AKANDA BHOOMI RNI : APTEL/2022/84042
అఖండ భూమి
ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ
రాష్ట్రాలలో అఖండ భూమి
తెలుగు దినపత్రికకు జిల్లా
ఇన్చార్జులు నియోజకవర్గం
ఇన్చార్జిలో మండల రిపోర్టర్లు
కావలెను
పూర్తి వివరాలకు సంప్రదించండి
ఫోన్ నెంబర్స్

9440912389,
అఖండ భూమి చీఫ్ ఎడిటర్ 9490315559

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 261, ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, ఆదివారం 20-10-2024 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## 'గవర్నర్‌గా ముందు మీ బాధ్యత ఏంటో తెలుసుకోండి'

తమిళనాడులో గవర్నర్ ఆర్ఎన్ రవి, ముఖ్యమంత్రి స్టాలిన్ మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి.



తమిళనాడులో గవర్నర్ ఆర్ఎన్ రవి, ముఖ్యమంత్రి స్టాలిన్ మధ్య వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి.తాజాగా చెన్నైలోని దూరదర్శన్ గోల్డెన్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ ద్రవిడ అనే పదం పలకకపోవడంపై మిగతా 2లో

## ప్రధాని నివాసంపై డ్రోన్ ఎటాక్.. ఏం జరిగిందంటే.. ?

ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ ఇంటిపై మరోసారి డ్రోన్‌తో దాడి జరిగింది.

సిజేరియా ప్రాంతంలోని ఆయన నివాసం పరిసరాల్లో ఒక డ్రోన్ పడింది.



ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూ ఇంటిపై మరోసారి డ్రోన్‌తో దాడి జరిగింది. సిజేరియా ప్రాంతంలోని ఆయన నివాసం పరిసరాల్లో మిగతా 2లో

## గ్రూప్-1 పరీక్షను వెంటనే రీ షెడ్యూల్ చేయాలి



- గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను వెంటనే రీ షెడ్యూల్ చేయాలని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు.
- రేవంత్‌ను దించేందుకు మంత్రులే కుట్రలు చేస్తుంద్రు
- ఆయన నగరంలోని మోహన్‌నగర్‌లోని గ్రూప్-1 అభ్యర్థులను పరామర్శించారు.అనంతరం చలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చారు.
- దీంతో అప్రమత్తమైన పోలీసులు బండి సంజయ్ ర్యాలీని అడుగడుగునా అడ్డుకుంటున్నారు.

గ్రూప్-1 మెయిన్స్ పరీక్షను వెంటనే రీ షెడ్యూల్ చేయాలని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇవాళ ఆయన నగరంలోని మోహన్‌నగర్‌లోని గ్రూప్-1 అభ్యర్థులను పరామర్శించారు.అనంతరం చలో సెక్రటేరియట్‌కు పిలుపునిచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బండి సంజయ్ ర్యాలీని అడుగడుగునా అడ్డుకుంటున్నారు. ఈ క్రమంలోనే పోలీసుల తీరుపై ఆయన ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. ఎలాగైనా సచివాలయం వెళ్లి తీరుతానని బండి సంజయ్ పోలీసులకు సవాల్ విసిరారు. మరోవైపు గ్రూప్-1 అభ్యర్థులు అంతా ఏకమై పోలీసులు.. గోబ్యాక్ అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. ఇందిరా పార్క్ వద్ద భారీగా అభ్యర్థులు చేరుకోవడంతో ఆ రోడ్డు పూర్తిగా బ్లాక్ అయింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.29 ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆ జీవోను రద్దు చేయాలంటూ కోర్టులో ఇప్పటికే 20 పిటిషన్లు దాఖలు అయ్యాయని గుర్తు చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం మానవత్వంతో ఆలోచించాలని పేర్కొన్నారు. మిగతా 2లో

## విశాఖలో మంత్రి నారా లోకేశ్ ఆకస్మిక తనిఖీలు.

లైబ్రరీ తెరవకపోవడంపై అసహనం

మంత్రి నారా లోకేశ్ విశాఖలో పర్యటిస్తున్నారు.

నగరంలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.

స్కూళ్లకు రూ.100 కోట్ల నిధులు విడుదల చేసిన మంత్రి లోకేష్

విశాఖపట్నంలో మంత్రి నారా లోకేశ్ పర్యటన

నెహ్రూ బజార్ లో ప్రాంతీయ గ్రంథాలయం, ఎలిమెంటరీ స్కూల్లో తనిఖీలు

గ్రంథాలయం మూసివేసి ఉండడాన్ని గుర్తించిన లోకేశ్

విద్యార్థులు, నిరుద్యోగులు కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి దేశంలోనే బెస్ట్ మోడల్ ను అధ్యయనం చేసి రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు.




మంత్రి నారా లోకేశ్ విశాఖలో పర్యటిస్తున్నారు. ఇవాళ నగరంలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. నెహ్రూ బజార్ లో ఉన్న ప్రాంతీయ గ్రంథాలయాన్ని, మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలను తనిఖీ చేశారు. ఉదయం 8 గంటలకు తెరవాల్సిన లైబ్రరీ... 9.45 గంటలకు కూడా మూసివేసి ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాల బలోపేతానికి మంత్రి లోకేశ్ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా పబ్లిక్ లైబ్రరీల పర్యవేక్షణకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలని నిర్ణయించారు. విద్యార్థులు, నిరుద్యోగులు కాంపిటీటివ్ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి దేశంలోనే బెస్ట్ మోడల్ ను అధ్యయనం చేసి రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ ఎలిమెంటరీ స్కూలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ బాలల గదిని సందర్శించిన లోకేశ్... కొద్దిసేపు వారితో సరదాగా గడిపారు. ఏ, బీ, సీ, డీ లు... రైమ్స్ వచ్చా అని అడగ్గా... వారు ఆడుతూ పాడుతూ సమాధానాలు ఇచ్చారు. గుడ్లు, మిగతా 2లో

## త్వరలో వారి బండారాలన్నీ బయటపడతాయి



- విశాఖపట్నంలో వైసీపీ నేత, మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఇంటిపై ఈరోజు జరుగుతున్న ఈడీ సోదాలు ప్రారంభం మాత్రమేనని.. ఇంకా కొనసాగుతాయని బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ అన్నారు.
- వైసీపీ నేతలు దోచుకున్న అవినీతి సొమ్ము మొత్తం కక్కించి ప్రజల కోసం ఉపయోగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.
- కేసు విచారణలో భాగంగా ఈడీ బృందాలు సోదాలు చేపట్టాయి. మరోవైపు హైగ్రీవా ఇన్‌ఫ్రాటెక్ ఓనర్ రాధారాణి, కంపెనీ ఎండీ జగదీశ్వరుడు ఇళ్లల్లోనూ తనిఖీలు చేస్తున్నారు.

విశాఖపట్నం: విశాఖపట్నంలో వైసీపీ నేత, మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఇంటిపై ఈరోజు జరుగుతున్న ఈడీ సోదాలు ప్రారంభం మాత్రమేనని.. ఇంకా కొనసాగుతాయని బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ అన్నారు. వైసీపీ నేతలు దోచుకున్న అవినీతి సొమ్ము మొత్తం కక్కించి ప్రజల కోసం ఉపయోగించడమే కూటమి మిగతా 2లో

## ఇలా అయితే కొత్త ఉద్యోగాలు లభిస్తాయి

కొత్త ఎక్స్‌ప్రెస్‌వేలు, పర్యాటక ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు పెంచితే.. పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది.

తద్వారా కొత్త ఉద్యోగాలు లభిస్తాయని కేంద్ర రోడ్డు రవాణా,రహదారుల మంత్రి 'నితిన్ గడ్కరీ' పేర్కొన్నారు.



కొత్త ఎక్స్‌ప్రెస్‌వేలు, పర్యాటక ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు పెంచితే.. పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది. మిగతా 2లో

## ఇసుక, మద్యంలో కూటమి పెద్దల అవినీతి




చంద్రబాబు ఒకటి చెపుతారు... క్షేత్ర స్థాయిలో మరొకటి జరుగుతుంది: కాకాణి గోవర్ధన్ రెడ్డి

మద్యం, ఇసుకలో భారీ దోపిడీ జరుగుతోందన్న కాకాణి

టీడీపీ నేతలు వాటిని ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారని విమర్శ

వైన్ షాపులను సొంతం చేసుకున్న వారిని కిడ్నాప్ చేశారని ఆరోపణ

కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ మరోసారి విమర్శలు గుప్పించారు. మద్యం, ఇసుకలో కూటమి నేతలు భారీ అవినీతికి పాల్పడుతున్నారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పే దానికి, చేసే దానికి పొంతన ఉండదని చెప్పారు. పార్టీ నేతలకు ఆయన మిగతా 2లో

## రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్‌ను వదిలేది లేదు

రైతులను నిండా ముంచిన రేవంత్.. కేటీఆర్ ఘాటు విమర్శలు

హైదరాబాద్‌కు మూసీ ఒక వరం

మూడు నెలలు మూసీ పక్కనే ఉంటా

మూసీ పక్కనే ఉండాలని రేవంత్ రెడ్డి సవాల్ చేశారన్న కేటీఆర్

రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది బ్యూటిఫికేషన్ కాదు... లూటిఫికేషన్ అని వ్యాఖ్య

నాగోల్‌లో మురుగు శుద్ధి కేంద్రాన్ని పరిశీలించిన కేటీఆర్



కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు రాం రాం చెబుతున్నారన్న కేసీఆర్ మాటలను రేవంత్ రెడ్డి సర్కార్ అక్షరాల నిజం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ఆసక్తికర పోస్ట్ చేశారు. వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టేసిందని, లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. మిగతా 2లో

## జగన్ ప్రభుత్వంలో ఎక్సైజ్ విభాగాన్ని నిర్వీర్యం చేసి దోచుకున్నారు



జగన్ ధన దాహంతో ఏపీని పిప్పి చేశారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

మద్యం, ఇసుకలో దోపిడీ అంటూ జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.

జగన్ ప్రభుత్వంలో ఎక్సైజ్ విభాగాన్ని నిర్వీర్యం చేసి మద్యాన్ని దోచుకోవడం నిజం కాదా? అని ప్రశ్నించారు.

అమరావతి: జగన్ ధన దాహంతో ఏపీని పిప్పి చేశారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. మద్యం, ఇసుకలో దోపిడీ అంటూ జగన్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పారదర్శకంగా జరిగిన మద్యం విధానంపై విమర్శలు చేయడం సిగ్గు చేటని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఎక్సైజ్ విభాగాన్ని నిర్వీర్యం చేసి మద్యాన్ని దోచుకోవడం నిజం కాదా? అని ప్రశ్నించారు. ఈరోజు(శనివారం) టీడీపీ కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్ర మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... ఎస్ఈబీ పేరుతో అక్రమ మద్యం వ్యాపారానికి అడ్డులేకుండా చేసుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. మిగతా 2లో

## కుట్రలో భాగమే దేవాలయాలపై దాడులు..!

ప్రధాని మోడీ పాలనలో 11 వ ఏడాదిలోకి వచ్చామని, బాంబుల మోతలేని పాలన అందించారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు.



ప్రధాని మోడీ పాలనలో 11 వ ఏడాదిలోకి వచ్చామని, బాంబుల మోతలేని పాలన అందించారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మిగతా 2లో

## మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం



- కాసేపట్లో పునఃప్రారంభం కానున్న అమరావతి పనులు
- పనులను ప్రారంభించనున్న చంద్రబాబు
- పెట్టుబడులు పెట్టిన వారికే భూములు ఇచ్చామన్న నారాయణ

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనులు కాసేపట్లో పునఃప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు పనులను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ... మూడు సంవత్సరాలలో అమరావతి పనులను పూర్తి చేస్తామని చెప్పారు. సీఆర్డీఏ బిల్డింగ్ నిర్మాణం మిగతా 2లో

## ఇలా అయితే కొత్త ఉద్యోగాలు లభిస్తాయి

తద్వారా కొత్త ఉద్యోగాలు లభిస్తాయని కేంద్ర రోడ్డు రవాణా,రహదారుల మంత్రి 'నితిన్ గడ్కరీ' పేర్కొన్నారు. గోవాలో ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన సదస్సులో గడ్కరీ ఈ విషయాలను వెల్లడించారు.ఆర్థికాభివృద్ధికి ఆతిథ్య రంగం ఎంతో కీలకమని నితిన్ గడ్కరీ సూచించారు. వ్యాపార కార్యకలాపాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచాలని మంత్రి హాస్పిటాలిటీ రంగానికి తమ బలమైన మద్దతును వ్యక్తం ప్రకటించారు. ఇది విస్తారమైన ఉద్యోగ అవకాశాలను అందిస్తుందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇప్పుడున్నవాటితో పాటు మరో 18 పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తోంది. ఈ ప్రాజెక్టులు త్వరలోనే పూర్తవుతాయి. ఇది పర్యాటకాన్ని మరింత మెరుగుపరుస్తుందని గడ్కరీ పేర్కొన్నారు. ప్రస్తుతం చాలామంది ప్రజలు పుణ్యక్షేత్రాలను సందర్శించాడని మాత్రమే.. ఆధునిక నగరాలు, ప్రత్యేకమైన పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి సుముఖత చూపిస్తున్నారని ఆయన అన్నారు.

## 'గవర్నర్‌గా ముందు మీ బాధ్యత ఏంటో తెలుసుకోండి'

సీఎం స్టాలిన్ సీరియస్ అయ్యారు. ఉద్దేశపూర్వకంగానే ఆయన అలా ప్రవర్తించారని.. వెంటనే ఆయన్ను రీకాల్ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాజ్‌భవన్‌ను రాజకీయాల కోసం వాడుకోవడం సరికాదని అన్నారు. తమిళ భాషను కేంద్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. 'మా ద్రవిడ మోడల్ పరిపాలన మీకు నచ్చదు. గతంలోనే తమిళనాడు అనే పదం మార్చాలని మాట్లాడారు.తమిళ భాష కోసం ఎంతవరకైనా పోరాటం చేయడానికి తాము సిద్ధం. మాపై నిర్బంధ హిందీ భాషను తీసుకొస్తే ఊరుకోం. గవర్నర్‌గా ముందు మీ బాధ్యతను ఏంటో గుర్తించాలి' అని గవర్నర్‌కు స్టాలిన్ హితవు పలికారు. ఈ వివాదంపై గవర్నర్ కార్యాలయం స్పందించింది. ఈ వ్యవహారంలో గవర్నర్ ఆర్ఎన్ రవి తప్పేమీ లేదని పేర్కొంది. ఆయన హాజరైన కార్యక్రమంలో తమిళ గేయాన్ని ఆలపించిన బృందం పొరపాటుగా పేర్కొంది. ఈ విషయం వెంటనే నిర్వాహకుల దృష్టికి తేవడంతో పాటు, సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు గవర్నర్ కార్యాలయం పేర్కొన్నది.

## ప్రధాని నివాసంపై డ్రోన్ ఎటాక్.. ఏం జరిగిందంటే.. ?

ఒక డ్రోన్ పడింది.అయిత్తే ఈ దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఇజ్రాయెలీ మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై ఇజ్రాయెలీ ప్రధానమంత్రి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రధాని నివాసంపై డ్రోన్ దాడి జరిగిన విషయం నిజమేనని ధ్రువీకరించింది. ఆ టైంలో నివాసంలో నెతన్యాహూ లేరని స్పష్టం చేసింది. డ్రోన్ దాడి వల్ల ప్రాణ నష్టం సంభవించలేదని వెల్లడించింది. లెబనాన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే హిజ్బుల్లా మిలిటెంట్ సంస్థ ఈ డ్రోన్‌ను ప్రయోగించి ఉండొచ్చని గుర్తించారు.ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌లోని సిజేరియా ప్రాంతంలో ఉన్న నెతన్యాహూ నివాసం వైపుగా మూడు డ్రోన్లు వెళ్తుండగా.. రెండింటిని మార్గం మధ్యలోనే ఇజ్రాయెలీ ఆర్మీ కూల్చేసింది. అయితే ఒకటి మాత్రం విజయవంతంగా ప్రధాని నివాసాన్ని తాకగలిగింది. ఆ డ్రోన్లు ప్రయాణించిన మార్గంలోని ఇజ్రాయెలీ పట్టణాలు, నగరాల్లో సైరన్ల మోత మోగింది. దీంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఎందుకంటే ఇటీవలే హిజ్బుల్లా డ్రోన్ దాడిలో దాదాపు 60 మందికిపైగా ఇజ్రాయెలీ సైనికులు తీవ్ర గాయాలపాలవగా.. నలుగురు చనిపోయారు. లెబనాన్ భూభాగంలోకి ఇజ్రాయెలీ ఆర్మీ చొరబడినందున.. అక్కడి మిలిటెంట్ సంస్థ హిజ్బుల్లా డ్రోన్లతో దాడులను తీవ్రతరం చేసింది. పెద్దసంఖ్యలో డ్రోన్లు, మిస్సైళ్లతో ఇజ్రాయెలీ పట్టణాలపై భీకరదాడులు చేస్తోంది. ఈ దాడుల్లో జరుగుతున్న నష్టాన్ని చూపించకుండా ఇజ్రాయెలీ మీడియాపై ప్రధానమంత్రి నెతన్యాహూ సెన్సార్ షిప్ చేస్తున్నారు. ఫలితంగా అక్కడి వాస్తవ స్థితిగతులు, మరణాల వివరాలు ఎప్పటికప్పుడు వెలుగులోకి రావడం లేదు. పాలస్తీనాలోని రఫా ప్రాంతంలో ఇజ్రాయెలీ దళాల దాడిలో హమాస్ మిలిటెంట్ సంస్థ అగ్రనేత యహ్యా సిన్వార్ చనిపోయాడు. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై దాడులను హిజ్బుల్లా తీవ్రతరం చేసింది.

## తప్పులు జరిగితే సరిదిద్దుకోడానికి సిద్ధం

మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.అదేవిధంగా చార్మినార్ వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాను టీపీసీసీ అధ్యక్షుడు బీ. మహేష్ కుమార్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగ ఏర్పాటు చేసిన సభలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నాడు అల్లకల్లోలంగా ఉన్న దేశంలో సద్భావన తీసుకురావాలని, కులాలు, మతాలకు అతీతంగా శాంతిని నెలకొల్పాలని రాజీవ్ గాంధీ నాడు యవత్ దేశంలో చార్మినార్‌లో యాత్ర చేశారని తెలిపారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని అన్నారు. దేశం సమైక్యంగా ఉండాలని ఇందిరాగాంధీ ప్రాణాలు వదిలారని చెప్పుకొచ్చారు. ఈనాడు దేశాన్ని పాలిస్తున్న నాయకులు ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో పాత్ర ఉందా?అని ప్రశ్నించారు.స్వాతంత్రం వద్దన్న వ్యక్తులు నాటి వీహెచ్పీ, ఆర్ఎస్ఎస్ అని ఫైర్ అయ్యారు. నేడు దేశాన్ని పాలిస్తూ మతం, కులం పేరిట విచ్చిన్నం చేస్తున్నారని అన్నారు. సోషల్ మీడియాలో ఇష్టారాజ్యంగా ఎడిటింగ్‌లు మార్ఫింగ్‌లు చేస్తున్నారని తెలిపారు. విచ్చలవిడిగా రాష్ట్ర ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఒక సీఎంగా మూసీ నదికి ఎంత ఖర్చు అవుతుందని చెప్పిన తర్వాత కూడా వారు లక్షలు, కోట్లు అని సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఎక్కడినుంచి వచ్చింది ఆ ఫిగర్ అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. మీరు దొచ్చుకున్న తీరులో అందరికి ఆపాదిస్తే ఎలా? అని నిలదీశారు. కేటీఆర్ చదువుకున్న వ్యక్తిగా వాస్తవాలు మాట్లాడు.. రేవంత్ రెడ్డి, మేముగాని చిన్న చిన్న తప్పులు జరిగితే సరిదిద్దుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. తప్పులు జరిగితే ప్రతిపక్షంలో ఉండి సూచిస్తే తీసుకుంటాము.. కానీ అబద్ధపు ప్రచారం చేయడం, ఉన్నది లేనట్లు చేప్పే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న కార్యక్రమాలు 90 శాతం మంది ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు.

## జగన్ ప్రభుత్వంలో ఎక్సైజ్ విభాగాన్ని నిర్వీర్యం చేసి దోచుకున్నారు

### జగన్ కల్తీ మద్యంతో కిడ్నీ, లివర్ సమస్యలు...

తయారీ నుంచి రిటైల్ అమ్మకాల వరకు అన్ని వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని ప్రభుత్వ షాపుల పేరుతో దోచుకుంది నిజం కాదా? అని నిలదీశారు. జగన్ కల్తీ మద్యం కారణంగా 50 లక్షల మంది కిడ్నీ, లివర్ సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. ప్రభుత్వ షాపుల్లోనే ఎమ్మార్పీ ఉల్లంఘనలు చోటు చేసుకోవడంపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఎప్పుడూ లేని విధంగా 2019-24మధ్య అక్రమ మద్యం రవాణా కేసులు ఎందుకు నమోదయ్యాయని నిలదీశారు. వ్యవస్థల్ని నిర్వీర్యం చేసి ఇప్పుడు నీతులు చెప్పడానికి సిగ్గు పడాలని అన్నారు.

మద్యంపై కొత్త పాలసీ..

"ఏపీతో పోలిస్తే పొరుగు రాష్ట్రాల్లో ఎందుకు అంతా ఆదాయం తేడా వచ్చిందో సమాధానం చెప్పగలరా. రాష్ట్ర ఖజానాకు ఆదాయం తగ్గించి.. నీ ప్యాలస్ ఆదాయం పెంచుకోవడం నిజం కాదా? పొరుగు రాష్ట్రాల్లో ఉన్న, దేశ వ్యాప్తంగా ఉన్న మద్యాన్ని ఏపీలో అందుబాటులో ఉంచేలా పాలసీ తీసుకొచ్చాం. రూ.99కే క్వార్టర్ మద్యం అందించే ప్రయత్నం చేస్తున్నాం. రిటైర్డ్ జడ్జితో టెండర్ కమిటీ వేసి ధరలను నిర్ణయించబోతున్నాం.నీతులు చెబుతున్న జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో జరిగిన మద్యం అక్రమాలపై చర్చకు సిద్ధమా? త్వరలోనే కల్లు గీత కార్మికులకు కేటాయించిన షాపులకు త్వరలోనే దరఖాస్తులు పిలుస్తాం. కూటమి ప్రభుత్వంలో అత్యంత పారదర్శకంగా మద్యం షాపులా కేటాయింపు జరిగింది. ప్రభుత్వంపై నమ్మకంతో 89,882మంది దరఖాస్తు చేసుకున్నారు. షాపులు ఏర్పాటు చేశారు. రీహాబిలిటేషన్ కోసం అదనంగా 2% సెస్ అమలు చేస్తున్నాం" అని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు...

"ఆదాయం పోయిందనే బాధతో జగన్ రెడ్డి దిక్కుమాలిన వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు ఊరుకోరు అని గుర్తుంచుకోండి. ఇసుక మొత్తాన్ని గుప్పిట్లో పెట్టుకొని దోచుకున్న ఘనత జగన్ రెడ్డికే దక్కుతుంది. జగన్ రెడ్డి ఇసుక మాఫీయా కారణంగా 70మంది భవన నిర్మాణ కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. వెయ్యి కోట్లకు పైగా ప్రజా ధనాన్ని జగన్ బినామీ కంపెనీలతో దిగమింగారు. మీ అక్రమ తవ్వకాల కారణంగానే ఎన్జీటీ రూ.100 కోట్ల జరిమానా విధించింది, ఉన్నతాధికారులకు చీవాట్లు పెట్టడం నిజం కాదా? రాష్ట్రంలో 130 ఇసుక రీచులు ఎందుకు మూతబడ్డాయో సమాధానం చెప్పాలి. అధికారంలోకి రాగానే జూలై 8న ఉచిత ఇసుక పాలసీని ప్రకటించాం. " అని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

## కుట్రలో భాగమే దేవాలయాలపై దాడులు..!

తాజాగా ఆయన నేరెడ్మెట్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్‌లో బీజేపీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ప్రధాని మోడీ శాంతిని నెలకొల్పారని, భారతదేశం సురక్షితంగా, సుభిక్షంగా ఉందన్నారు. కానీ దాన్ని దెబ్బతీయడానికి హైదరాబాద్‌లో అశాంతిని నెలకొల్పడానికి కొంతమంది కుట్ర చేస్తున్నారని ఫైర్ అయ్యారు. అందులో భాగమే మన దేవాలయాల మీద దాడులు అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఓట్ల కోసం సీట్ల కోసం ఇలాంటి వారిని పెంచి పోషిస్తే.. పాముకు పాలు పోసి పెంచుకున్నట్టే అని ఇక్కడ పాలకులు మర్చిపోవద్దన్నారు. ఉన్మాదానికి కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేదన్నారు. వారికి మానవత్వం ఉండదని, అమాయకులు బలి అవుతారన్నారు. అనేక దేశాల్లో కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది ఈ ఉన్మాదం అని, మనందరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేయకుండా దీనికి అడ్డుకట్ట వేయాలన్నారు. లేదంటే కేంద్ర ప్రభుత్వం ఇన్వాల్వ్ కావలసి వస్తుందని తెలిపారు. దేశం సురక్షితంగా ఉంచడమే మోడీ కర్తవ్యమని, మీరందరూ బీజేపీలో చేరినందుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## మూడేళ్లలో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తాం

గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పూర్తయిందని... మిగిలిన పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని తెలిపారు. సీఆర్డీఏ పరిధిలో పెట్టుబడులు పెట్టిన వారికే భూములిచ్చామని చెప్పారు. ఇన్వెస్టర్లకు మౌలికవసతులు అవసరమని... వారికి రోడ్లు, నీరు వంటి అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు.

# విశాఖలో మంత్రి నారా లోకేశ్ ఆకస్మిక తనిఖీలు.




ఈ క్రమంలో 2024-25 విద్యా సంవత్సరంలో ఎటువంటి ఇబ్బంది ఎదురుకాకుండా ఉండటానికి, రూ. 100 కోట్లను విడుదల చేసినట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసిన వందకోట్లలో..ఈ విద్యా సంవత్సరానికి 855 పీఎం శ్రీ స్కూళ్లకు రూ. 8.63 కోట్లు, కేజీబీవీ స్కూళ్లకు రూ. 35.16 కోట్లు, మండల రిసోర్స్ కేంద్రాలకు రూ. 8.82కోట్లు, అలాగే మిగిలిన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్కూళ్లకు రూ. 51.90 కోట్లు విడుదల చేశారు. కాగా ఈ 100 కోట్ల నిధులను ఆయా పాఠశాలలో సుద్దముక్కలు, డస్టర్స్, చార్టులు, విద్యా సామాగ్రి, రిజిస్టర్లు, రికార్డులు, క్రీడా సామగ్రి, ఇంటర్నెట్, తాగునీరు వంటి కనీస అవసరాలకు ఈ నిధులను వాడుకోవచ్చని మంత్రి నారా లోకేష్ తెలిపారు.వైసీపీ అధినేత జగన్ పత్రికపై మంత్రి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై తప్పుడు కథనాలు ప్రచురించిందని, పరువు నష్టం వేశానని, చర్యలు తప్పవని ఆయన స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.2019 అక్టోబర్ 22 న 'చినబాబు చిరుతిండి రూ. 25 లక్షలండి' పేరుతో జగన్ పత్రికలో వచ్చిన కథనంపై విశాఖ కోర్టులో నారా లోకేశ్ పరువు నష్టం దాఖలు చేశారు. తనపై అవస్తవాలు ప్రచురించారని, తద్వారా తనకు పరువు నష్టం జరిగిందని, రూ. 75 కోట్లు చెల్లించాలని దాఖలు చేసి కేసుకు సంబంధించి ఇవాళ (శుక్రవారం) ఆయన కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జగన్ పత్రికపై లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరైతే చట్టాన్ని ఉల్లఖించారో, వాళ్ళపై చర్యలు ఉంటాయన్నారు. దానికి జగన్ ఎందుకు కంగారు పడుతున్నారని మంత్రి లోకేశ్ ప్రశ్నించారు."నాపై జగన్ పత్రిక తప్పుడు రాతలు రాసింది. దానిపై పరువు నష్టం దావా వేసా. నేను ఎక్కడికెళ్లినా నేను తాగే కాఫీ, నా డబ్బులతో నేను కొనుక్కున్నదే. ప్రజా కోర్టులో ఎన్డీఏ ప్రభుత్వం గెలిచింది. పరువు నష్టం కేసు గెలుస్తామని ఆశిస్తున్నాం. జగన్ మీడియాలోనూ ఎలాంటి మార్పు రాలేదు. తప్పుడు వార్తలు రాస్తున్నారు. సేవ చేసేందుకు ప్రజలు మాకు అవకాశం కల్పించారు. నాపై ఒక్క ఆరోపణను కూడా వైసీపీ నిరూపించలేకపోయింది. నేను ఎక్కడా ప్రజా ధనాన్ని వృథా చేయలేదు. ఇప్పటికైనా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలి. దుష్ప్రచారం చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం." అని మంత్రి లోకేశ్ హెచ్చరించారు. జగన్ చేసిన లిక్కర్ స్కాంపై విచారణ జరుగుతుందన్నారు. విచారణ పూర్తవ్వగానే లిక్కర్ స్కాంలో ఉన్న అందరిపై చర్యలు ఉంటాయని లోకేశ్ పేర్కొన్నారు.

పౌష్టికాహారం సరఫరాపై టీచర్లను ఆరాతీశారు. విద్యార్థులకు చాక్లెట్లు పంచి, వారితో కలిసి లోకేశ్ ఫోటో దిగారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ స్కూళ్ల సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుండేవి. దీంతో విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లలో చదవాలంటేనే భయపడేవారు.కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే వారు.

# రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్‌ను వదిలేది లేదు



రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగిందని, ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. మీ చేతగానితనం తో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదని, సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడ తామంటే రైతులు మిమ్మల్ని వదిలిపెట్టరని పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్ కు వారి ఉసురు తప్పదన్నారు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారని ఆరోపించారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు.. మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిపాయి ఎక్కడ? అని ప్రశ్నించారు. పేదల ఇండ్లను, జీవితాలను పడగొట్టి రూ. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా? మీరు చెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7500 ఇచ్చేందుకు పైసలు లేవా? అని నిలదీశారు. పచ్చి అబద్ధాలు, మోసాలతో రైతులను దగా చేశారని, నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారన్నారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు ఇప్పుడు రైతు భరోసాలోనూ దగానే అని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని తెలిపారు. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారని హెచ్చరించారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్‌ను వదిలేది లేదని ప్రకటించారు.హైదరాబాద్ మహా నగరానికి మూసీ నది ఒక వరమని, ఆ వరాన్ని మురికికూపంగా మార్చింది గత కాంగ్రెస్ ప్రభుత్వమే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.శనివారం నాగోల్‌లోని ఎస్టీపీ కేంద్రాన్ని జీహెచ్ఎంసీ పరిధిలోని బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకుల పాపం వల్ల మూసీ మురికిగా మారిందని అన్నారు. గత పాలకులు అంటే ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, టీడీపీనే అని చెప్పారు.ఇండియాలో ఎక్కడా లేని విధంగా ఎస్టీపీ ప్లాంట్ హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. ప్రతి రోజు ఉత్పత్తి అయ్యేది 2000 ఎల్ఎండీల మురికి నీళ్లు అని అన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కట్టిన ఎస్టీపీతోనే ఇప్పుడు 20 కోట్ల లీటర్ల మురికినీరు శుద్ధి అవుతోందని తెలిపారు. అసలు హైదరాబాద్‌కు కొత్తగా సీఎం రేవంత్ రెడ్డి ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ చేసిన పనులకే రిబ్బన్లు కట్ చేస్తూ హడావిడి చేస్తున్నారని విమర్శించారు. మూసీ బాధితులకు బీఆర్ఎస్ చివరి వరకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బాధితుల తరపున న్యాయ పోరాటం చేయడానికైనా తాము సిద్ధమని ప్రకటించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కేటీఆర్, హరీశ్ రావు మూడు నెలల పాటు మూసీ పరీవాహక ప్రాంతంలో ఉండాలని, అక్కడ ఉంటే కనుక వారు చెప్పినట్లు తాను నడుచుకుంటానని సీఎం ఇటీవల అన్నారు. ఈ సవాల్‌ను కేటీఆర్ స్వీకరించారు. మూసీ పక్కన మూడు నెలలు ఉండేందుకు తాము సిద్ధమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది బ్యూటిఫికేషన్ కాదని... లూటిఫికేషన్ అని అన్నారు.నాగోల్‌లోని మురుగు శుద్ధి కేంద్రాన్ని మాజీ మంత్రులు, జీహెచ్ఎంసీ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాడు రూ.386 కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం 31 మురుగు శుద్ధి కేంద్రాలను నిర్మించేందుకు సిద్ధమైందన్నారు. వారసత్వ సంపదలను కాపాడుతూనే అభివృద్ధి చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుందని పేర్కొన్నారు. రూ.545 కోట్లతో 15 బ్రిడ్జిలు నిర్మించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.మూసీ నిర్వాసితులకు ఇస్తున్న ఇళ్లు కూడా కేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లే అన్నారు. మూసీ పక్కన మూడు నెలల పాటు ఉండాలని తనకు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారని, ఆయన సవాల్‌కు తాను సిద్ధమే అన్నారు. దమ్ముంటే మూసీ నది లోతు పెంచి... కోల్‌కతా వంటి నగర నిర్మాణం చేయాలన్నారు. మూసీ బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, వారి తరఫున న్యాయపోరాటం చేస్తామన్నారు.అలవికాని హామీలిచ్చి సీఎం రేవంత్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్ సర్కార్ రైతులను మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు విమర్శించారు. కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధుకు(రైతు భరోసా) రాం రాం చెబుతున్నారన్న మాజీ సీఎం కేసీఆర్ మాటలను రేవంత్ సర్కార్ అక్షరాల నిజం చేసిందని మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు."వానాకాలం పంట సీజన్ కు రైతుబంధును(రైతు భరోసా) పూర్తిగా ఎగ్గొట్టేసింది. లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టింది. రేపు, మాపు అంటూ నెట్టుకొస్తున్నప్పుడే ఈ ప్రభుత్వం మీద అనుమానం కలిగింది. ఇప్పుడు స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతులేస్తున్నట్లు ప్రకటించారు. మీ చేతగానీ తనంతో రైతన్నలను మోసం చేస్తామంటే ఊరుకునేలేదు. సబ్ కమిటీ, గైడ్ లైన్స్ అంటూ పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు మిమ్మల్ని వదిలిపెట్టరు. ఎద్దు ఏడ్చినా ఎవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్‌కు వారి ఉసురు తప్పదు.రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిపాయి ఎక్కడ? పేదల ఇండ్లను, జీవితాలను పడకొట్టి రూ. లక్షా 50 వేల కోట్లతో మూసీ సుందరీకరణకు డబ్బులుంటాయా? మీరుచెప్పినట్లు రైతులకు ఎకరానికి రూ. 7,500 ఇచ్చేందుకు పైసలు లేవా? పచ్చి అబద్ధాలు, మోసాలతో రైతులను దగా చేశారు. నీ దగాకోరు మాటలు నమ్మి గెలిపించిన రైతులను అరిగోస పెడుతున్నారు. రుణమాఫీ మోసం చాలదన్నట్లు ...ఇప్పుడు రైతు భరోసాలోనూ దగా చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో రైతులకు పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందే. లేదంటే ఎక్కడికక్కడ మీ ప్రజాప్రతినిధులను ప్రజలే నిలదీస్తారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది. రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్‌ను వదిలేది లేదు" అని కేటీఆర్ విమర్శించారు.

## గ్రూప్-1 పరీక్షను వెంటనే రీ షెడ్యూల్ చేయాలి

రిజర్వేషన్ల వ్యవస్థను సమూలంగా రద్దు చేయాలని అనుకుంటున్నారా అని ప్రశ్నించారు. రేవంత్ పాలన నిజాం రాజును తలపిస్తోందని కామెంట్ చేశారు. ఇప్పటికైనా గ్రూప్-1 పరీక్ష నిర్వహణలో ప్రభుత్వం మొండి పట్టు వీడాలని అన్నారు. అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జ్ సరికాదని బండి సంజయ్ ఫైర్ అయ్యారు. కోర్టును కూడా ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. ఎవ్వరైనా హైకోర్టు తీర్పును గౌరవించాల్సిందేనని బండి సంజయ్ అన్నారు. గ్రూప్-1 అభ్యర్థుల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పేందుకే తాను అభ్యర్థులతో కలిసి సచివాలయానికి వెళ్తున్నానని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే బండి సంజయ్‌కి సీఎం రేవంత్‌రెడ్డి ఫోన్ చేశారు. జీవో నెం.29పై చర్చకు రావాలని ఆహ్వానించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోన్ చేశారు. జీవో 29పై చర్చకు రావాలని ఆహ్వానించారు.ఇదిలా ఉండగా.. గ్రూపు-1 అభ్యర్థులతో కలిసి బండి సంజయ్ ర్యాలీగా సెక్రటేరియట్‌కు బయల్దేరారు. అడుగడుగునా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో లోయర్ ట్యాంక్‌బండ్ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎంను కలిసి వాస్తవాలు వివరించేందుకు వెళ్తున్నామని చెప్పారు. సచివాలయానికి వెళ్లి తీరుతామని స్పష్టం చేశారు. దీంతో పోలీసులు బండి సంజయ్‌ను అదుపులోకి తీసుకున్నారు.అయితే.. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల వాయిదా, జీవో 29ని రద్దు చేయాలని కోరుతూ అభ్యర్థులు గత కొన్ని రోజులుగా నిరసనలు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌కు శనివారం వచ్చారు. కేంద్ర మంత్రి రాకతో భారీగా అక్కడికి గ్రూప్-1 అభ్యర్థులు తరలివచ్చారు. వారితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఛలో సచివాలయానికి పిలుపునిచ్చారు. గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సచివాలయం వైపు ర్యాలీగా బయలుదేరారు. దీంతో ఈ ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు.రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుంచి దించేందుకు ప్రభుత్వంలోని మంత్రులే కుట్రలు చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో తాజా రాజకీయాలపై తనదైన శైలిలో స్పందించారు. ఓ వైపు మూసీ సుందరీకరణ అంశం ప్రభుత్వంలో అనిశ్చితిని నెలకొల్పిందని ఆరోపించారు. మరోవైపు 'హైడ్రా' కూల్చివేతలు, గ్రూప్-1 ఉద్యోగులు ఆందోళలను సీఎం రేవంత్‌రెడ్డికి కొత్త చిక్కులు తెచ్చి పెట్టాయని పేర్కొన్నారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి జాగ్రత్త పడకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవలసి ఉంటుందని అన్నారు. ఎప్పుడెప్పుడు రేవంత్‌రెడ్డిని పదవి నుంచి దించేద్దామా అని సొంత పార్టీలోనే కుట్రలు చేస్తున్నారని.. అందుకు సరైన సమయం కోసం వాళ్లు వేచి చూస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా గ్రూప్-1 అభ్యర్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం, మహిళా అభ్యర్థులను సైతం అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష విషయంలో పట్టింపులకు పోకుండా.. రీ షెడ్యూల్ చేయాలని బండి సంజయ్ సూచించారు.

# ఇసుక, మద్యంలో కూటమి పెద్దల అవినీతి

ఒకటి చెపుతారని, కానీ క్షేత్ర స్థాయిలో మరొకటి జరుగుతుందని అన్నారు. ఇసుక, మద్యం జోలికి వెళ్లద్దొని పార్టీ సమావేశాల్లో చంద్రబాబు చెపుతారని, కానీ టీడీపీ నేతలు వాటినే ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారని తెలిపారు. మద్యం షాపుల లాటరీల్లో వైన్ షాపులు సొంతం చేసుకున్న వారిని కిడ్నాప్ చేశారని కాకాణి విమర్శించారు. తమ అనుమతులు లేకుండా టెండర్లు ఎలా వేశారని భయపెడుతున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపుతున్న మీడియాపై కేసులు పెడుతున్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ లో ఒక్కటి కూడా అమలు కాలేదని అన్నారు. ఇసుక, మద్యం విషయంలో కూటమి ప్రభుత్వ పెద్దలు అవినీతికి పాల్పడ్డారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆయన నెల్లూరులో శనివారం మీడియాతో మాట్లాడారు. "సూపర్ సిక్స్‌లో ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. ఇప్పుడు ఇసుకపై కొత్త నాటకానికి తెరతీశారు. చంద్రబాబు చెప్పేదానికి, చేసేదానికి పొంతనే ఉండటం లేదు. చంద్రంబాబా దొంగ ఎమ్మెల్యేలు అన్నట్లు ఉంది. చంద్రబాబు పార్టీ నేతలకు ఒకటి చెబుతారు.. క్షేత్రస్థాయిలో మరోటి జరుగుతోంది. చంద్రబాబు మాటలకు అర్థాలే వేరులే అన్నట్లు ఉంది. ఇసుక, మద్యం జోలికి వెళ్ళవద్దని చెబుతారు. కానీ టీడీపీ నేతలు వాటినే ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారు. ఉచిత ఇసుక ఇస్తామని చెప్పారు. ఇప్పుడు సీనరేజ్ రద్దు చేస్తామని చెబుతున్నారు. ఇసుక ఉచితం అన్నప్పుడు సీనరేజ్ ఎక్కడ ఉంటుంది?. రాష్ట్రంలో ఇసుక, మద్యంకు సంబంధించి ఎన్నో దౌర్జన్యాలు జరిగాయి. ఎవరిమీదా చర్యలు తీసుకోలేదు, కేసులూ పెట్టలేదు. లాటరీలో మద్యం షాపులు పొందిన వారిని కిడ్నాప్ చేశారు. ఇసుక టెండర్లు పొందిన వారిని మంత్రులు భయపెడుతున్నారు. తమ అనుమతి లేకుండా ఎలా టెండర్లు వేశారు అంటూ నిలదీస్తున్నారు. ఇసుక, మద్యంలో ఎన్నో అక్రమాల జరుగుతున్నాయని టీడీపీ కరపత్రికే రాసింది. సూపర్ సిక్స్‌లో ప్రకటించిన వాటిలో ఏమీ అమలు కాలేదు. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపిస్తున్న మీడియాపై కేసులు పెడుతున్నారు. నెల్లూరు జిల్లాలో నాలుగు ఇసుక రీచ్‌ల కోసం టెండర్లు పిలిచారు. లాటరీ ద్వారా ఎంపిక చెయ్యాలని మంత్రి నారాయణ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మా రీచ్‌లో మాకు తెలియకుండా టెండర్లు ఎలా వేశారంటూ ఒక మంత్రి, ఎమ్మెల్యే లాటరీలలో పొందిన వారిని భయపెడుతున్నారు. ఒక మంత్రి తీసుకున్న నిర్ణయాన్ని పట్టించుకోకుండా కలెక్టర్ టెండర్లు రద్దు చేశారు. మంత్రి అంటే లెక్క లేకుండా చేశారు. దీనిపై కలెక్టర్ సమాధానం చెప్పాలి. మళ్లీ టెండర్లు పిలుస్తామని చెప్తున్నారు. చంద్రబాబు మాటలు పట్టించుకోకుండా ఇక్కడ నేతలు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 25న కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహిస్తాం" అని అన్నారు.

## త్వరలో వారి బండారాలన్నీ బయటపడతాయి

ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వైసీపీ నేతల అక్రమార్జనలపై ఈడీ , సీబీఐలకు తాను ఫిర్యాదు చేశానని ఎంపీ సీఎం రమేశ్ వెల్లడించారు. త్వరలో మాజీ సీఎం జగన్?తో పాటు వైసీపీ అక్రమార్కుల బండారాలన్నీ బయటపడతాయి ... ఈడీ దాడులు ఆరంభం మాత్రమేనని సీఎం రమేశ్ పేర్కొన్నారు.

మధురవాడ భూమి కొనుగోలు కేసులో ఈడీ సోదాలు...

కాగా.. మాజీ వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మధురవాడ భూమి కొనుగోలు కేసులో తనిఖీలు చేపట్టిన అధికారులు ఏకకాలంలో పలు చోట్ల సోదాలు చేస్తున్నారు. విశాఖ లాసన్స్‌బే కాలనీలోని ఎంవీవీ ఇంట్లో ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. మాజీ ఎంపీ సత్యనారాయణతోపాటు ఆయన ఆడిటర్ జీవీ నివాసంలోనూ సోదాలు సాగుతున్నాయి. హైగ్రీవా ఇన్‌ఫ్రాటెక్, కన్‌స్ట్రక్షన్స్ కార్యాలయాల్లోనూ ఈడీ బృందాలు తనిఖీలు చేస్తున్నాయి. రూ.12.5 కోట్ల లావాదేవీలకు సంబంధించిన వ్యవహారంలో ఎంవీవీపై ఈడీ ఇటీవల కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.కేసు విచారణలో భాగంగా ఈడీ బృందాలు సోదాలు చేపట్టాయి. మరోవైపు హైగ్రీవా ఇన్‌ఫ్రాటెక్ ఓనర్ రాధారాణి, కంపెనీ ఎండీ జగదీశ్వరుడు ఇళ్లల్లోనూ తనిఖీలు చేస్తున్నారు. 2006-2008 మధ్య జరిగిన లావాదేవీలపై ఈడీ కేసు నమోదు చేయగా.. తాజాగా ఎంవీవీ ఆడిటర్ వెంకటేశ్వరరావుతోపాటు గద్దె బ్రహ్మాజీ ఇళ్లల్లోనూ సోదాలు చేస్తున్నారు.

అఖండ భూమి

ఆదివారం 20-10-2024

## ఆర్టీసీ బస్సు కారు డీ తప్పిన పెను ప్రమాదం

### స్వల్ప గాయాలతో బయటపడ్డ ప్రయాణికులు






**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 19:** రోడ్డుకు అడ్డంగా వచ్చిన కుక్క పిల్లను తప్పించే క్రమంలో కారు ను సడన్ బ్రేకు వేయడంతో వెనుక నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వీటికి సంబంధించిన వివరాలు ఎలా ఉన్నాయి శనివారం చింతపల్లి నుండి నర్సీపట్నం వస్తున్న టూ స్టాప్ ఆర్టీసీ బస్సు మండలంలో డౌనురు, మర్రిపాలెం గ్రామాల సమీపంలో కారును ఢీ కోవడం జరిగింది. స్పీడ్ గా వస్తున్న కారు కు రోడ్డుకు అడ్డంగా కుక్కపిల్ల రావడంతో బ్రేక్ వేసే క్రమంలో వెనుకనే వస్తున్న ఆర్టిసి బస్సు ఢీకొన్న సంఘటనతో ఈ ప్రమాదం సంభవించింది. దీంతో ఆర్టీసీ బస్సు 15 అడుగుల లోయ ప్రాంతంలోకి వెళ్లిపోయింది. కారు కూడా వెనుక భాగం నుంచి అయింది. ఆ సమయంలో బస్సులో 69 మంది ప్రయాణికులు ఉన్నారని వాళ్లందరికీ చిన్న చిన్న గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న డౌనురు ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభుదాసు ఉపాధ్యాయులు జనుమూరి గిరిబాబు రామకృష్ణ సుధాకర్ హరి దేవ్ వారందరూ క్షతగాత్రులకు సపరియలు చేసి వారిని వైద్య సేవలను నిమిత్తం డౌనురు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అలాగే జడ్పిటిసి వార నూకరాజు పొట్టిక పోతురాజు రామకృష్ణ దొండ ప్రసాదు క్షతగాత్రులకు స్వపరీయలు చేశారు.

## ఇల్లు మధ్యలో బ్రాందీ షాపు తొలగించాలి

### ఐద్వా మరియు ప్రజా సంఘాలడిమాండ్



**కాకినాడ జిల్లా : ఉప్పాడ అక్టోబర్ 19( అఖండ భూమి ):** కాకినాడ జిల్లా యు కొత్తపల్లి మండలం ఉప్పాడ గాంధీ బొమ్మ సెంటర్ నందు ఇల్లు మధ్యలో ఉన్న బ్రాందీ షాపు తొలగించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నా ను ఉద్దేశించి ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సిహెచ్ రమణి మాట్లాడుతూ గత ప్రభుత్వం పై విసిగి చెందిన మహిళలు కూటమిప్రభుత్వం మంచి పరిపాలన అందిస్తుందని ఆశించారు కానీ నూతన మద్యం పాలసీ తీసుకొచ్చి యధాచగా బ్రాందీ షాపుల వ్యాపారాన్ని నడిపిస్తుందని విమర్శించారు ఉప్పాడ ప్రాంతం ఉపముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ గారు నియోజకవర్గంలో ఉంది గత ప్రభుత్వం తప్పు చేసింది ఈ తప్పును ఈ ప్రభుత్వం సరిచేసి ఇల్లు మధ్యలో గాంధీ గారి బొమ్మ వద్ద ఉన్న శ్రీ విజయ దుర్గ వైన్ షాపుని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో మహిళలు ఉద్యమిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో మత్స్య కార సంఘం నాయకులు యు సత్యనారాయణ కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కెసింహాచలం స్థానికులు పైడమ్మ అనసూయమ్మ దుర్గ వరలక్ష్మి ఎల్లారావు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## పల్లె పండుగ కార్యక్రమంలో

### ఆళ్ళ నాసర్ రెడ్డి ఒంగోల్ టిడీపీ పార్లమెంట్ ప్రతినిధి

### ఎనిబెర అనూష సర్పంచ్

### దూపాడు గ్రామ పంచాయతీ




**యర్రగొండపాలెం అఖండ భూమి:** త్రిపురాంతకం శనివారం 20-10-2024 ఆదివారం ఉదయం 8 గంటల నుండి త్రిపురాంతకం మండలంలో జరిగే పల్లె పండుగ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొంటారు.ఉదయం 8 : 30 గంటలకు - దూపాడు గ్రామంలో పాల్గొంటారు.ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు ఈ కార్యక్రమాలలో పాల్గొని కార్యక్రమాలను కవర్ చేయవలసినదిగా మనవి. ఆళ్ళ నాసర్ రెడ్డి ఒంగోల్ టిడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి ఎనిబెర అనూష సర్పంచ్ దూపాడు గ్రామ పంచాయత్.

## బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి ఘనంగా సన్మానం

### సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి, సత్యనారాయణ






**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 19:** విధి నిర్వహణలో బదిలీలు అనేది సర్వసాధారణమని కానీ తాను పనిచేసిన సమయంలో ప్రజలకు చేసిన సేవలు గుర్తుంచుకోవడం అనేది ముఖ్యమని సర్పంచ్ ఇరవాడ రత్నకుమారి అన్నారు. వెలగల పాలెం పంచాయతీ కార్యదర్శులు విధులు నిర్వహించిన పోట్టుకూరి సన్యాసిరావు యలమంచులకు సాధారణ బదిలీలు భాగంగా బదిలీ అయ్యారు దీంతో శనివారం కార్యదర్శి సన్యాసిరావును సర్పంచ్ రత్నకుమారి దుస్సాల్వతో ఘనంగా సత్కరించారు. వెలగల పాలెం పంచాయతీ అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా కార్యదర్శి నిలిచిపోయారని ఈ సందర్భంగా ఆమె అన్నారు. కార్యదర్శి బదిలీపై వెళు తున్నందున పంచాయతీ ప్రజలందరికీ బాధగా ఉన్న విధి నిర్వహణలో బదిలీలు సర్వసాధారణమన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండమ్మ కార్యదర్శి పి లోవ కుమారి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెల్ఫేర్ అసిస్టెంట్ సర్వేయర్ శివ డి ఏ మాధవి ఏఎన్ఎం ఎమ్మెల్యే హెచ్ పి ఆశ వర్కర్ లు వార్డ్ మెంబర్లు కొండబాబు సత్యవతి సింహాచలం రాంబాబు జోగిరాజు వెంకటేశ్వర్లు మంగదేవి తోపాటు గ్రామ స్వరాజ్యసమితి నాయుడు గణేష్ నగేష్ వీఆర్పీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## చెడ్డి గ్యాంగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని

## ఎస్సై చౌడయ్య ప్రజలకు సూచించారు

### యర్రగొండపాలెం మండల పరిధిలోని ప్రజలందరికీ పోలీసు వారి విజ్ఞప్తి.



**స్టాఫ్ రిపోర్టర్ ఎర్రగొండపాలెం అక్టోబర్ 19 (అఖండభూమి):** లిమండల ప్రజలు చెడ్డి గ్యాంగుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై చౌడయ్య గారు ప్రజలకు సూచించారు.తాళాలు వేసి ఊర్లకు వెళ్లిన వారి ఇండ్లపై చెడ్డి గ్యాంగ్ దుండగులు దృష్టి పెడుతునారన్నారు.పట్టణం, గ్రామాలకు దూరం ఉండే దేవాలయాల్లోని హుండీలను చెడ్డి గ్యాంగ్ దొంగలిస్తున్నారు.ఒంగోలులో చెడ్డి గ్యాంగ్ కదలికలను పసిగట్టిన పోలిసులు.పండుగలకు, పెండ్లిలకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు పోలీసులకు తెలియజేయాలని ఎస్సై సూచించారు.దొంగల ప్రాభావం ఉన్నందున మండలంలోని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్సై చౌడయ్య విజ్ఞప్తి చేశారు.

## పల్లె పండుగతో గిరిజన ప్రాంత అభివృద్ధి



### డా"వంపురీరు గంగులయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శిబోర్రా నాగరాజు



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 19:** రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పల్లె పండగ కార్యక్రమంతో గిరిజన ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని జనసేన పార్టీ పాడేరు ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రానాగరాజు పేర్కొన్నారు శనివారం పాడేరు మండలం వంతాడపల్లి పంచాయతీ వీసమామిడి గ్రామంలో ఏడు లక్షల రూపాయలతో చేపట్టే పనులకు భూమి పూజ చేశారు ఈ సందర్భంగా జనసేన నేత గంగులయ్య ప్రసంగిస్తూ పల్లె పండుగ నిలవడంతో గిరిజన ప్రాంతాల్లో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు గత ప్రభుత్వము హాయములో గిరిజన ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకునేలా పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిందని కానీ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా పంచాయతీ శాఖ మంత్రి కావడం గిరిజనులకు ఎంతో మేలు చేసిందన్నారు దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు పరుగులు పెట్టేలా ఆలోచన చేయడం మంచి శుభ పరిణామం అని అన్నారు దీంతో గ్రామాల అభివృద్ధికి ఎంతో మంచి రోజులు వచ్చాయని భావించవచ్చని పేర్కొన్నారు ఒక్కరోజులోనే 11 లక్షల పనులకు భూమి పూజ చేయడం ఓటమి నాయకులతో భాగస్వామి కావడం జాతి గిరిజన ప్రజల ఓటమి ప్రభుత్వ విధానం ఎటువంటిదో గుర్తించాలని అన్నారు దేశమామిడి గ్రామంలో సిసి రోడ్డుకు ఏడు లక్షల రూపాయలు మినుములూరు గ్రామపంచాయతీలో ఫారంపాండ్ కు 2 లక్షల రూపాయలు పంచాయతీ రాజపురం గ్రామంలో ట్రెంచ్ లునిర్మాణానికి జన్ని లక్షల రూపాయలకు కూటమి నాయకులు ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో వంతాడపల్లి సర్పంచ్ మాదిగల రవణమ్మ మినుములూరు సర్పంచ్ లంకెల సీతమ్మ ఎంపీపీ రత్నకుమారి టిడిపి నాయకులు అప్పలకొండ జనసేన నాయకులు సురేష్ ప్రసాద్ మురళీకృష్ణ భూపాల్ నగేష్ శివాజీ సుబ్బారావు ఈశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత గ్యాస్ కు ఈ కేవైసీ చేసుకోవాలంటే,

## గ్యాస్ పైప్ కు 200 వందలు కట్టాల్సిందే

### ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 19:** రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సూపర్ సిక్స్ హామీలో ఒకటైన ఉచిత గ్యాస్ ఈకేవైసీ చేసుకోవాలంటే , గ్యాస్ పైపు 200 రూపాయలు పెట్టి కొనాల్సిందే అంటూ ముక్కు పిండి వసూలు చేస్తున్న పాడేరు ఇండియన్ గ్యాస్ అధికారులు . అని ఏపీ గిరిజన సమీక్ష జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ ఆరోపించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ లబ్ధిదారుడికి తనకు అవసరం ఉన్నా లేకపోయినా ,డబ్బులు ఉన్నా లేకపోయినా 200 రూపాయలు పెట్టి పైపు కొంటే గాని ఈ కేవైసీ చేయబోమని పాడేరు ఇండియన్ గ్యాస్ అధికారులు చెప్తున్నారన్నారు దీంతో ఏం చేయలేని దిక్కుతోచని పరిస్థితుల్లో 200 రూపాయలు లబ్ధిదారులు కట్టవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు .. ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని గతంలో కూడా ఉచిత గ్యాస్ కనెక్షన్ల పేర్లుతో అక్రమ వసూళ్లకు పాల్పడిన విషయం తెలిసిందే అన్నారు కానీ నేటి వరకు సంబంధిత గ్యాస్ గోడౌన్ అధికారులపై ఎటువంటిచర్యలు తీసుకోకపోవడం గమనార్హం. పాడేరు ఐటీడీఏ ఆధ్వర్యంలో నడుస్తున్న ఇండియన్ గ్యాస్ గోడౌన్ అక్రమాలకు నిలయంగా మారిందని ఈ విషయం మై అనేకమార్లు అధికారులు దృష్టికి వెళ్లిన చర్యలు తీసుకోకపోవడం చాలా దుర్మార్గమని వారు అన్నారు. ఈ కేవైసీ కోసం పిలిచి 200 రూపాయలు గ్యాస్ పైపు కొంటే కాని ఈ కేవైసీ చేయని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య. జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ డిమాండ్ చేశారు.

## గిరిజన ప్రాంత డిఈడి,బిఇడి అభ్యర్థులకునాయ్యం చేయండి



జీవో నెంబర్ 3 పునరుద్ధించండి లోకేష్ కు వినతి కిల్లు వెంకట రమేష్ నాయుడు

**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) అక్టోబర్ 19:** తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన జీవో నెంబర్ త్రీ ని పునరుద్ధరించి గిరిజన ప్రాంత యువతను ఆదుకోవాలని రాష్ట్ర ఐటి ,విద్య శాఖ మంత్రిని నారా లోకేష్ ను పర్యాటకశాఖ డైరెక్టర్ కిల్లి వెంకట రమేష్ నాయుడు కోరారు. శనివారం విశాఖపట్నంలో మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్పొరేటర్ తో కలిశారు. అనంతరం కిల్లు రమేష్ నాయుడు వివిధ సమస్యలను మంత్రిని లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో బీఈడీ డి ఈ డి చేసిన అభ్యర్థులు గత ఐదు సంవత్సరాలకు ఉద్యోగ నోటిఫికేషన్ లేక ఎన్నో అవస్థలు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వము ఏర్పడిన వెంటనే మెగా డీఎస్సీ ఫైల్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం చేశారని అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన జీవో నెంబర్ త్రీ ని 2000 ఏప్రిల్ 19న సుప్రీంకోర్టు రద్దు చేసిందని, కానీ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం జీవో నెంబర్ త్రీ విడుదల చేసి ఐటిడిఏ పరిధిలో 16 శాఖల్లో ఉన్న 36 రకాల ఉద్యోగాలకు స్థానిక గిరిజనులకే అవకాశం కల్పించిందన్నారు ఐటిడిఏ ఉన్న ప్రాంతాల్లో గిరిజన అభ్యర్థులు నూటికి 95 శాతం మంది ఉన్నారన్నారు. జీవో నెంబర్ 3 ని పునరుద్ధరణ చేసి లేదా ప్రత్యామ్నాయ జీవో తీసుకొచ్చి గిరిజన ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు స్థానికంగా కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో తీయనున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ లో గిరిజన ప్రాంత అభ్యర్థులకు వందకు వంద శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా చర్యలు చేపట్టి డీఈడీ బీఈడీ అభ్యర్థులకు న్యాయం చేయాలని విద్యా శాఖ మంత్రి ని లోకేష్ ను కోరినట్లు రమేష్ నాయుడు తెలిపారు

## తెలంగాణ దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

### దళిత గిరిజన అభివృద్ధికై కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ గడ్డం వెంకట స్వామి స్ఫూర్తితో అక్టోబర్ 23 నుండి,నవంబర్ 8 వరకు బెల్లంపల్లి పట్టణ భరోసా బాట



**బెల్లంపల్లి అక్టోబర్ 19 (అఖండభూమి):** బెల్లంపల్లి లోని పలు బస్తిలల్లో దళిత గిరిజన నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు, కల్పించుట కొరకు,నిరుద్యోగ యువతి యువకులకు సంక్షేమ పథకాలు తోపాటు ఉపాధి అవకాశాలు, కల్పించుటకై,ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను,పరిష్కారానికై, కేంద్ర మాజీ మంత్రివర్యులు స్వర్గీయ గడ్డం వెంకట్ స్వామి స్ఫూర్తితో అక్టోబర్ 23 నుండి నవంబర్ 8 వరకు,పట్టణ బస్తీ భరోసా బాట కార్యక్రమం ద్వారా వార్డులో ఉన్న సమస్యలను గుర్తించి బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ కు ప్రభుత్వ అధికారులకు సర్వే చేసి నివేదికను తెలియపరచి సమస్యలను పరిష్కారం చేసే విధంగా నిర్వహిస్తున్న బెల్లంపల్లి పట్టణ బస్తీ భరోసా బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ భాగస్వాములై పాల్గొనగలరని అందరికీ పేరుపేరునా,దళిత సంఘాల ఐక్యవేదిక విజ్ఞప్తి చేస్తుంది.శనివారం రోజు బెల్లంపల్లితిలక్ స్టేడియం లో కరపత్రాలు ఆవిష్కరించిన ముఖ్య సలహాదారులు, మల్లారపు చినరాజం,పట్టణ అధ్యక్షులు కుంభాల రాజేష్, ప్రధాన కార్యదర్శి,రత్నం ఐలయ్య,ముఖ్య సలహాదారులు డిఆర్.శ్రీధర్, పట్టణ ఉపాధ్యక్షులు కుష్ణ పెల్లి రాజలింగు,మద్దెల గోపి, కాంపెల్లి శంకర్ బాబు, పట్టణ కార్యదర్శులు పైడిమల్ల చంద్ర శేఖర్, గోగర్ల షేకర్,కార్యవర్గ సభ్యులు ఎల్తురి శంకర్,గజ్జల రాంనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా బాలు పోశెట్టి నియామకం

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్: 19 (అఖండ భూమి):** ఆర్మూర్ పట్టణానికి చెందిన ముదిరాజ్ ముద్దుబిడ్డలు మందుల బాలు.. మందుల పోశెట్టిలు జిల్లా అధ్యక్ష. కార్యదర్శులగా నియామకమయ్యారు. శనివారం నిజామాబాదులో జరిగిన తెలంగాణ ముదిరాజ్ మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చేతుల మీదుగా జిల్లా కార్యదర్శిగా మందుల పోశెట్టి. తెలంగాణ ముదిరాజ్ మహాసభ యూత్ విభాగం జిల్లా అధ్యక్షునిగా మందుల బాలులను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు నర్సింగ్ ముదిరాజ్ సమక్షంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మందుల బాలు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా యూత్ విభాగం అధ్యక్షునిగా నియమించినందుకు సంతోషిస్తూ బాధ్యతగా వ్యవహరించి ముదిరాజ్ ల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర. జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.





## అరిగిపాలెంలో పల్లె పండగ కార్యక్రమం



**వేపాడ, అక్టోబర్ 19 (అఖండభూమి):** మండలంలోని అరిగిపాలెం గ్రామంలో శనివారం పల్లె పండగ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం నాయకులు దుల్ల సన్యాసిరావు,ఎంపీటీసీ తొండవరపు వెంకటరమణ,టిడిపి నాయకులు దుల్ల వెంకటరావు ఆధ్వర్యంలో 10లక్షల రూపాయల నిధులతో గ్రామంలో సి.సి రోడ్లు,సీ.సీ కాలువలో నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సమస్యల పరిష్కారానికి సత్వర కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు టిడిపి నాయకులు, తదితర ప్రజలు పాల్గొన్నారు.

## స్వగ్రామం చేరుకున్న సుందర్ రాజ్ హక్కును చేర్చుకున్న తల్లిదండ్రులు



**వెల్దుర్తి అక్టోబర్ 19 (అఖండ భూమి) :** మండల పరిధిలోని అల్లు గుండు గ్రామం నందు శుక్రవారం హరిజన పసుల సద్గురు అమ్మ, బండ పల్లె ఎర్రన్నల కుమారుడు సుందర్ రాజ్ స్వగ్రామమైన అలుగుండుకు చేరుకున్నాడు. గత 16 సంవత్సరాల క్రిందట గ్రామం నుండి స్నేహితుల ద్వారా సెంట్రింగ్ పని చేసుకుంటూ హైదరాబాద్ కు వెళ్లాడు. అయితే 16 సంవత్సరాల తర్వాత స్వగ్రామానికి రావాలని తపనతో వెల్దుర్తి పట్టణంలో రెండు రోజుల నుండి తన బంధుమిత్రులను గుర్తుపట్టేందుకు టైం పట్టింది. అంతలోనే బంధువు అయినటువంటి. గ్రామానికి చెందిన హరిజన ఎల్లయ్య కుమారుడు రాముడు అనే వ్యక్తిని గుర్తించి గ్రామ వివరాలను గుర్తు తెచ్చుకోవడం జరిగింది. అంతట రాముడు గుర్తించి వెంటనే స్వగ్రామమైనటువంటి అల్లు గుండు గ్రామానికి తీసుకువెళ్లి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. దీంతో తల్లిదండ్రులు బంధుమిత్రులు హరిజన పసుల సుందరాజును హక్కును చేర్చుకొని సంతోషాన్ని వ్యక్తం చేశారు. సుందర్ రాజ్ కు హైదరాబాద్ నందు వివాహం చేసుకున్నట్లు సమాచారం. శనివారం వే టు న్యూస్ సమాచారం ఇచ్చిన వ్యక్తి అప్పుచేసి పారిపోయాడు అన్నట్టుగా ముద్రించడం సరైనది కాదని తల్లిదండ్రులు తన సోదరుడు అయినటువంటి సురేష్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు పోలీస్ స్టేషన్కు వచ్చి అతనిపై ఫిర్యాదు చేస్తానని తెలిపినట్లు సమాచారం.

## దబ్బిరాజుపేటలో పొలంబడి కార్యక్రమం



**వేపాడ, అక్టోబర్ 19 (అఖండభూమి):** మండలం దబ్బిరాజుపేట గ్రామంలో శనివారం మండల వ్యవసాయ అధికారి సి.బి యశ్వంతరావు ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో మట్టి నమూనాలు సేకరించి,సుడోమోనాస్ తో వరి విత్తనాలు శుద్ధి చేసే విధానాన్ని అలాగే వరి పంటకు స్ప్రేయింగ్ చేసే విధానాన్ని రైతులకు వివరించారు.ఈ మేరకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ద్వారా తయారుచేసిన పలు పత్ర కషాయాలను రైతులకు పంపిణీ చేశారు.సుడోమోనాస్ తో విత్తనాలు శుద్ధి చేస్తే విత్తనం నుండి లేదా భూమి నుండి సంక్రమించే తెగుళ్లను నివారించవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ దేముడు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యూనిట్ ఇంచార్జ్ వెంకట్రావు,ఐ.సి.ఆర్.పి ఎస్.సిబ్బంది హరీష్, మహేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

## పలు ఎంపీపీ పాఠశాలలను సందర్శించిన మండల విద్యాశాఖ అధికారులు



**వేపాడ, అక్టోబర్ 19 (అఖండభూమి):** మండలంలో వెల్దాం మండల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి పి.బాల భాస్కరరావు శనివారం సందర్శించారు. పాఠశాల పరిసరాలను, తరగతి గదులను, వంటశాలను ఆయన పరిశీలించారు.అనంతరం విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించేందుకు వారితో చతుర్విధ ప్రక్రియలు చేయించారు.మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి సక్రమంగా మెను అమలు చేయాలని కోరారు.అదేవిధంగా పెద కృష్ణరాజపురం గ్రామంలో గల ఎంపీపీ పాఠశాలను ఎంఈఓ జి. జగదీశ్వరరావు శనివారం సందర్శించి పాఠశాల రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విద్యార్థులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఉపాధ్యాయుల లెసన్ ప్లాన్లు,డైరీలు తనిఖీ చేశారు.పి.ఎం పోషణ,డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకంలో మెనూ సక్రమంగా అమలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## త్రి రత్న బుద్ధ విహార్లో

### గొల్లపల్లి సూర్యారావు ఆధ్వర్యంలో బంతేజి కి ఘనంగా సన్మానం....



**అమలాపురం అక్టోబర్ 19 (అఖండభూమి):** శనివారం త్రిరత్న బుద్ధ విహార్ లో బౌద్ధ సంఘానికి చివర దాన కార్యక్రమం పాల్గొన్న వెనరబుల్ బంతే ధమ్మ దజ థెరో బుద్ధ పూజ,ధ్యాన యోగా,బుద్ధుని ప్రవచనం అనంతరం మాట్లాడుతూ మీరంతా దేవుడుని పూజిస్తారు,కానీ దేవుడు మీకు ఏమీ ఇవ్వడని అదే డా. అంబేద్కర్ , స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రా తృత్వంలతో పాటు విద్య ఉద్యోగం,రాజకీయ అధికారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ద్వారా హిందూ గనకే మీరు ఆనందంగా ఉన్నారని త్రిరత్న బుద్ధ విహార్ రూపశిల్పి గొల్ల పల్లి సూర్యరావు మాట్లాడుతూ నాగపూర్లో దీక్ష భూమికి వెళ్ళిన వారుఅదృష్టవంతులని,త్రిరత్న బుద్ధ విహార్ నుండి బౌద్ధ ప్రచా రానికి నడుం బిగించాలని పిలుపు నిచ్చారు అనంతరం దీక్ష భూమి సంధర్శించినవారికి భంతే జి వారితోపంచశీలకండు వాలు తో సత్కరించారు, గొల్లపల్లి సూర్యరావు,బంతె ధమ్మ దజ తెరో వారికి చివర దానం బౌద్ధ ఉపాసకులుచే స్వీ కరించారు,దీనిలో బుద్ధ విహార్ అధ్యక్షులు నాగాబత్తుల ప్రసాదరావు,బి.ఎస్.ఐ అధ్యక్షులు రామ్ బోధి కాశి,ములపర్తి సత్యనారాయణ,ఇ. వి. వి సత్యనారాయణ,కాశి వెంక ట్రావు, ఉంద్రు శ్యామలరావు దోనిపాటి నాగేశ్వరరావు, గోసంగి ఆనందరావు,జల్లి శ్రీనివాసరావు కోదూరు రామ్మూర్తి,జల్లి రంగారావు, బొ%శీ%తు బాలయోగి,వరప్రసాద్ బౌద్ధ ,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో సీసీ రోడ్స్ పనులను ప్రారంభించిన

### మండల కాంగ్రేస్ నాయకులు





**కన్నాయిగూడెం, అక్టోబర్19( అఖండ భూమి ):** మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ముప్పనపల్లి గ్రామంలో సీసీ రోడ్స్ పనులు ప్రారంభం అయ్యాయి.కన్నాయిగూడెం మండలం లోని ముప్పన పల్లి గ్రామంలో 300 మీటర్స్ గల సీసీ రోడ్స్ పనులను ప్రారంభించిన కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు.ఈ కార్యక్రమం లో కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, గార్లతో పాటు కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం





**ఏటూరునాగారం, అక్టోబర్19 ( అఖండ భూమి ):** ఏటూరునాగారం మండలం కేంద్రం లోని బస్టాండ్ ఆవరణలో శనివారం భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు సేకరణలో భాగంగా క్రియాశీల సభ్యత్వం ప్రముఖ గండేపల్లి సత్యం గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో సభ్యత్వం ప్రారంభించారు.ఈ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ హాజరై మాట్లాడుతూ ఇంటింటా తిరుగుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలో అన్ని వర్గాల ప్రజలకు మద్దతు ఉందని ప్రతి ఒక్కరు పార్టీకి మద్దతు ఇవ్వాలని దేశం కోసం ధర్మం కోసం దేశ ప్రజలందరి కోసం దేశంలో ఆఖరి పేదవారికి బిజెపి ప్రభుత్వం చేస్తున్న పథకాలు చేరాలని ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచన.ఈ సందర్భంగా ఆకులవారిఘనపూర్ లో 53.54. బూత్ లో ప్రతి ఇంటికి తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి బర్తపురి నరేష్ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల బుచ్చయ్య దళిత మూర్చ జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి యాకుబ్ పాషా మద్దూరు జిల్లా అధ్యక్షులు కందడి ఎలేందర్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి యువ మోర్చా జిల్లా కార్యదర్శి వినుకోళ్ల చక్రవర్తి గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన సురేందర్ సభ్యత్వ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పలక గంగ నమోదు మండల ప్రముఖ గద్దల హరిబాబు మండల ప్రధాన కార్యదర్శులు కర్నే సంపత్ గద్దల ప్రణయ్ గిరిజన మోర్చా వాజేడు మండల అధ్యక్షులు రామకృష్ణ గిరిజన మోర్చాం తాడ్వాయి మండల అధ్యక్షులు పూణెం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికే పల్లె పండుగ

### రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత



**ఎస్.రాయవరం, అక్టోబర్ 19 (అఖండభూమి):** రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధే పల్లె పండుగ కార్యక్రమం లక్ష్యమని రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. యస్ రాయవరం మండలంలోని పెట్టు గోళ్ళపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో మంత్రి అనిత పాల్గొన్నారు. రూ.8లక్షల ఉపాధి హామీ నిధులతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. జాతీయ ఉపాధిహామీ పథకం ఆధ్వర్యంలో ఉద్యానవనాల పెంపకంలో భాగంగా కొబ్బరి మొక్కను నాటారు.ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండుగ కార్యక్రమం జరుగుతుందన్నారు.గత ఐదు సంవత్సరాలుగా అభివృద్ధి లేదని, గ్రామాల్లో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వంలో వందరోజుల్లోనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ఒక్కరోజులోనే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించి రికార్డు సృష్టించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి వచ్చేసరికి నూతన రోడ్లు పూర్తి చేయనున్నామని, ఎన్డియే ప్రభుత్వానికి అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళు అని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లు వెంకట ప్రశాంతి, నాయకులు అల్లు నరసింహమూర్తి, అమలకంటి అబద్ధం, నల్లపరాజు వెంకటరాజు, గుర్రం రామకృష్ణ, గెడ్డం బుజ్జి, కొప్పిశెట్టి వేంకటేష్, జానకి శ్రీను పాల్గొన్నారు.

## ఇసుకదోపిడిపై చర్చకు సిద్ధమా



**పుల్లలచెరువు అక్టోబర్ 19 (అఖండభూమి):** దమ్ముంటే అక్రమాలు, అవినీతి చూపించమంటూ సవాల్ - ఒంటెద్దుపోకడలు అబద్దాల ప్రచారం మీకే సాధ్యం మచ్చుతునకైన మీ నాయకుడి ఇసుక దోపిడీ పై చర్చకు సిద్ధమా ?? ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ రావు నిన్న తాటిపర్తి చంద్రశేఖర్ నిర్వహించిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వంపై అలాగే తమ నాయకులపై అబద్దాల ప్రచారాలు ఇప్పటికైనా మానుకోవాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ రావు హితవు పలికారు. నియోజకవర్గంలో వందల మందికి ట్రాన్సర్ లు జరిగాయని ఏ ఒక్కరి దగ్గర డబ్బు తీసుకున్నట్లు నిరూపించగలరా, నీతి నిజాయితీకి కట్టుబడి ఉండే నాయకుడు మా ఇంచార్జ్ గారని తెలిపారు... నియోజకవర్గంలో వైసీపీ హయాంలో మీ వైసీపీ నాయకులు చేసిన ఘనకార్యాలపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. కావాలనే మా నాయకుడిపై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ గారిని విమర్శించే స్థాయి నీది కాదని, నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మండిపడ్డారు... నియోజకవర్గ సమస్యలపై మాట్లాడటం చేతకాదు కానీ బురద రాజకీయం చేయడం మాత్రమే మీకు తెలుసన్నారు. మచ్చుతునకైన మీ నాయకుడి ఇసుక దోపిడీ పై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మీ వైసీపీ నాయకులు దోచుకున్న దానిపై దృష్టి పెట్టాలని లేకపోతే రాబోవు రోజులలో ప్రజలే మీకు బుద్ధి చెబుతారని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీకి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మధ్యనున్న చిక్కులు



**అయినవిల్లి అక్టోబర్ 19 ( అఖండ భూమి ):** అయినవిల్లి లంక గ్రామంలో ఉన్న సీసీ రోడ్లలో కనీసం ఒక ఆటో ప్రయాణిస్తే దాని పక్కన కనీసం ఒక మోటార్ సైకిల్ కూడా వెళ్లే లాగా కూడా లేదు, ఇది ఇలా ఉండగా కురుస్తున్న వర్షాల కారణంగా సీసీ రోడ్లపై అక్కడక్కడ నిలిచిపోతున్న వర్షపు నీరు ఎటు వెళ్లక రోడ్లపై ఉండగా కాళ్ల నడకన కూడా నడవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు గ్రామస్తులు,ఇది ఎలా ఉంటే పార్టీ పేర్లను వర్గాలుగా విభజించి వాటిని అడ్డుపెట్టుకుని కొంతమంది ప్రభుత్వం ఇచ్చిన రెండు సెంట్లు స్థలంతో తో పాటు పక్కనే ఉన్న సీసీ రోడ్డు స్థలాన్ని కూడా ఆక్రమించుకుని పక్కా ఇల్లు నిర్మించిన సంఘటన గ్రామంలో ఎక్కువగా ఉంది, అయితే గ్రామస్తులు చాలా మొత్తంలో ఖర్చుపెట్టి పక్కా ఇళ్లను నిర్మించుకోగా ఎప్పటికైనా ప్రభుత్వ స్థలాలలోకి వెళ్లేటట్లు ఇల్లు నిర్మిస్తే కూల్చి వేస్తారని చిన్నపాటి భయం బాధ్యత లేకుండా ఉన్నటువంటి ప్రజానీకానికి,కళ్ళు తెరిపించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, రోడ్ల పక్కన వర్షపు నీరు వెళ్లేలా డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని గ్రామస్తుడు నక్కా దుర్గా ప్రసాద్ తనవంతు బాధ్యతగా సోమవారం స్పందన లో పిర్యాదు చేస్తానని గ్రామం పట్ల భావం వ్యక్తం చేశారు.



## ఇసుక పాలసీ అమలులో ఎక్కడా జాప్యం జరగకూడదు

### జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్...





**అమలాపురం/రావులపాలెం అక్టోబర్ 19 (అఖండభూమి):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత ఇసుక నిర్వహణ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారు లు సర్వ సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఆదేశించారు. శనివారం మండల పరిధిలోని ఊబలంక ఇసుక రీచును ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన నీరు తగ్గిన పిదప ఇసుక తవ్వకాలకు చర్యలు చేపడుతూ పార దర్శకంగా ఉచిత ఇసుక పాలసీని అమలు చేయాలని ఆదేశాలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఇసుక లభ్యత, వాహనాలు సరఫరా ఆన్లైన్ ఆఫ్లైన్ విధానంలో ఇసుక బుకింగ్ వాహనాల బుకింగ్ ప్రక్రియలపై ఇసుక రీచ్ నిర్వ హణ సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు.అన్ని అంశా లపై పూర్తిగా అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రక్రియను ఎటువంటి అపోహలకు తావు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదేన న్నారు.ఇసుక రీచ్ సరిహద్దుల ను మ్యాపులు ఆధారంగా గుర్తించి ఇసుక ర్యాంపు నిర్వ హణపై తగు సూచనలు సలహాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకర్, జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి అశోక్ కుమార్,రియా ల్టీ ఇన్స్పెక్టర్ సుజాత, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి నుండే ప్రమాదాల నివారణ పై అవగాహన కలిగి ఉండాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19(అఖండ భూమి ):** పాఠశాల స్థాయి నుండే రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై అవగాహన కల్పించికోవాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ కు అవగాహన, క్విజ్ పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవడంతో పాటు, తోటీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కుటుంబీకులకు, ఇరుగుపొరుగు వారికి తెలియపరుస్తూ అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని వివిధ 61 పాఠశాలల్లో 122 మంది అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరికీ డ్రైవింగ్ రూల్స్ తెలియడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించవచ్చన్నారు. జిల్లా ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, జిల్లాలో 520 గ్రామాలుండగా గత సంవత్సరం సుమారు 500 లకు పైగా ప్రమాదాలు జరిగాయని, ప్రతీ రోజూ ప్రతీ ఒక గ్రామంలో ప్రమాదం జరిగినట్లు అవగతం అవుతున్నదని అన్నారు. జిల్లాలో రెండు జాతీయ రహదారులున్నాయని, ప్రతీ వాహన చొదకుడు అప్రమత్తంగా వాహనాలను నడిపించాలన్నారు. ప్రమాదాలు చేసినవారికి కొత్త చట్టం ప్రకారం 10 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతా కార్యక్రమాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో 61 పాఠశాలల్లోని 122 మంది విద్యార్థులను అంబాసిడర్స్ గా నియమించడం జరిగిందని, ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, డిఎస్పీ నాగేశ్వర్ రావు, పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అఖండ భూమి
ఆదివారం 20-10-2024

## వ్యవసాయ రంగంలో మహిళల పాత్ర మరువలేనిది

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళ కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పని పద్మ




**సూర్యాపేట, అక్టోబర్ 19,(అఖండ బూమి):** భారత వ్యవసాయ రంగంలో మహిళల పాత్ర గణనీయంగా ఉందని మహిళ కూలీల రాష్ట్ర కన్వీనర్ బొప్పాని పద్మ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లి వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సూర్యాపేట జిల్లా మహిళా కూలీల జిల్లా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న మహిళలకు కనీస వేతనం చట్టం ప్రకారం అమలు చేయాలని కోరారు. వ్యవసాయ కూలీల మహిళల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వివరిస్తున్నాయని ఆరోపించారు. సమాధానం ద్వారా చనిపోయిన మహిళ వ్యవసాయ కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేజ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహిళ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ గా జంపాల స్వరాజ్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుములకలపల్లి రాములు,జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, సోమపంగా జానయ్య, ఆరేరామకృష్ణారెడ్డి, ఉప్పలయ్య, వనం సోమయ్య, ఉయ్యాల పారిజాత, అండం వెంకటమ్మ, తురక నాగమ్మ, కొండ భవాని, దారా ధనలక్ష్మి, అంజపల్లి పద్మ, నందిపల్లి పూలమ్మ రెడ్డి మల్ల ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యా విధానం రద్దుకై ఉద్యమిస్తాం

### రాజ్యాంగ స్ఫూర్తికి అంత్యంత ప్రమాదకరం మోడీ

### ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా




**కొత్తగూడెం,అక్టోబర్ 19(అఖండభూమి):** జాతీయ నూతన విద్యా విధానం రద్దుకై విద్యార్థులు ఉద్యమించాలని, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా అన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ... నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శిటిలను మూడు,నాలుగు రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని అన్నారు.ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని అయన ఆరోపించారు. కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు.కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా,జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు.నూతన విద్యావిధానం, విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్,ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం,ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం,యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు.నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని అయన పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం,సెక్యులర్ పదాలను,డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముష్కర్లకు తొత్తుగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్,హెడ్వార్గ్,వీర సావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు.దేశ చరిత్రను,తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందని అన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని,భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నది అన్నారు. తక్షణమే జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసహరించుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఫహీమ్ దాదా హెచ్చరించారు.

## దర్గాగా పంచాయితీ బోర్లు కబ్జా.పట్టించుకోని అధికారులు



**యస్ రాయవరం అక్టోబర్ 19 (అఖండభూమి):** ఎక్కడైనా భూములు కబ్జా విన్నాం, శ్మశానాల కబ్జాలు, ఇల్లు ఇళ్ళస్థలాల కబ్జాలు గురించి విన్నాం.అంతే కానీ దర్గాగా పంచాయితీ బోర్లు కబ్జా గురించి విన్నారా? అయితే రండి. అనకాపల్లి జిల్లా, యస్ రాయవరం మండలం,కొరుప్రోలు గ్రామంలో జరిగిన యధార్ధ విషయమిది. వివరాల్లోకి వెళితే కొరుప్రోలు గ్రామపంచాయితీ పరిధిలో 29 బోర్లు కలవు.దానిలో 25 బోర్లు పనిచేస్తుండగా,దళితకాలనీలో ఒకటి, మెట్టమీద ఒకటి పని చేయడంలేదని కార్యదర్శి రామలక్ష్మి తెలిపారు. మిగిలిన రెండింటి సంగతేంటని అడుగగా మెట్టమీద ప్రాంతంలో పంచాయితీ బోరును గ్రామానికి చెందిన ఒక వ్యక్తి తను కొన్న స్థలంలో గోడ కట్టి, పంచాయితీ బోరును తన ఇంటి అవసరాలకు వాడుకుంటున్నారన్నారు. మరొక బోరు రేవుపోలవరం రోడ్డుకు ప్రక్కనే గ్రామానికి చెందిన మహిళ రెండు నూతన భవనాలు నిర్మాణం జరుపుతుందని, భవన నిర్మాణాలలో బోరును కప్పి వేసి భవన నిర్మాణం చేసినట్లు గుర్తించామన్నారు. ఈ విషయమై స్థానిక ఆర్ డబ్యు ఎస్ ఏ ఈ కళ్యాణ్ ని వివరణ కోరగా , పంచాయితీ బోర్లు విషయమై తన దృష్టికి రాలేదన్నారు. పంచాయితీ బోర్లు నిర్మాణం జరిగిన తరువాత పంచాయితీకి అప్పగిస్తామని, పంచాయితీ ఆస్థులను కాపాడుకోవాల్సిన భాధ్యత పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్ లదేనన్నారు. పంచాయితీ కార్యదర్శి ద్వారా నోటీసులు ఇప్పించి వాటిని మరల వినియోగంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## వ్యాయామ ఉపాధ్యాయుడు లోవరాజుకు సోదర వియోగం-ఎస్.రాయవరం పతూపి ఆర్ ర్ టి యు పరామర్శ



**ఎస్. రాయవరం ఆఖండ భూమి అక్టోబర్ 19:** మండలంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పరాపల్లి లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు కూసి లోవరాజు అన్నయ్య కూసి ప్రభాకరరావు అనారోగ్య కారణాలతో ఇటీవల స్వర్గస్తులైనారు. ప్రభాకర్ రావు కుటుంబాన్ని మరియు వ్యాయామ ఉపాధ్యాయులు లోవరాజు ని పి ఆర్ టి యు ఎస్ .రాయవరం బృందం పరామర్శించి ప్రభాకర్ రావు మృతి కుటుంబానికి తీరని లోటు అని ప్రభాకర్ రావు ఏ ఈ ఒ గా విధులు నిర్వహిస్తూ సమాజానికి ఎంతో సేవ చేశారని వారి సేవలను కొనియాడారు.వారి కుటుంబానికి భగవంతుడు మనశ్శాంతి మనోధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షులు భద్ర రావు , ధర్మవరం అగ్రహారం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు జాన్ ,శేఖర్ పి ఆర్ టి యు జిల్లా కౌన్సిలర్లు ప్రకాష్ ,రమేష్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## నూతన కూరగాయల మార్కెట్ కు స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ పేరు పెట్టాలని వినతి



**బెల్లంపల్లి అక్టోబర్ 19 అఖండ భూమి:** శనివారం రోజున ఏఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ ఎన్టిపిసి టౌన్షిప్ జ్యోతిభవన్లో షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ సముదాయానికి సిపిఐ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ గుండా మల్లేష్ నామకరణం చేయడం సముచితమని ఎందుకంటే కూరగాయల మార్కెట్ కాలిపోయినప్పుడు గుండా మల్లేష్,తన సొంత ఖర్చులతో కూరగాయల మార్కెట్ నిర్వాసితులకు షెడ్లు వేయించి ఆ మార్కెట్ని పునః ప్రారంభించినారు.మార్కెట్ నిర్వాసితులకు ఎలాంటి కష్టం వచ్చినా నేనున్నాను అని నిలబడ్డ మహనీయులు గుండా మల్లేష్,అని తెలియజేసినారు. కూరగాయల మార్కెట్ సముదాయానికి గుండా మల్లేష్ పేరు పెట్టడం సమంజసమేనని షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ సానుకూలంగా స్పందించి దానికి సంబంధించిన అధికారులతో మాట్లాడి గుండా మల్లేష్ పేరు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినారు.ఈ సందర్బంగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ వారికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాస్తవాలు రాస్తే జర్నలిస్టులపై దాడులు చేయటం బాధాకరమైన విషయం

### విలేకరులపై దాడులను ఖండించాలి- మందాడి సంజీవరావు



**మణుగూరు,అక్టోబర్ 19(అఖండభూమి):** నిరంతరం ప్రజల కోసం తమ కలాన్ని అక్షరాలుగా మార్చుతూ,ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ నిజాలను వెలికితీసే జర్నలిస్టుల పై కొందరు దుండగులు, అరాచక శక్తులు దాడులు చేయడం బాధాకరమని,జాతీయ వినియోగదారుల మరియు మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు మందాడి సంజీవరావు అన్నారు.శనివారం ఆయన పీవీ కాలనీ లోని ఆ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఇల్లెందులో జర్నలిస్టు నిట్టా సుదర్శన్(ఆదాబ్ రిపోర్టర్)పై గురువారం రాత్రి కొంతమంది దుండగులు మారణాయుధాలతో కాపుకాసి ఆయనపై తీవ్రంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రపంచ పత్రికాస్వేచ్ఛా సూచికలో భారత్ స్థానం ఏటేటా దిగజారిపోతున్నదని, పాత్రికేయులు స్వేచ్ఛగా విధినిర్వహణ చేయలేని దారుణ పరిస్థితులలు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.జిల్లాలో జర్నలిస్టులపై నానాటికీ దాడులు,తప్పుడుకేసు లు పెరిగిపోతున్నాయన్నారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని,దాడులు పునరావృతం కాకుండా కఠినచర్యలు తీసుకోవాలని సంజీవరావు డిమాండ్ చేశారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తు వాస్తవాలను వెలుగులోకి తెస్తే జీర్ణించుకోలేక జర్నలిస్టుల పై దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభమని అలాంటి మీడియా జర్నలిస్టుల పైన దాడి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజా ప్రతినిధులు,అక్రమ వ్యాపారులు వాస్తవాలు రాసే జర్నలిస్టులపై అక్కడక్కడ ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని, రోజురోజుకూ దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో జర్నలిస్టులకు భద్రత కల్పించాలని కోరారు.జర్నలిస్టుపై దాడికి పాల్పడిని వారిని తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరంగా శిక్షించా లని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## పాఠశాల స్థాయి నుండే ప్రమాదాల నివారణ పై అవగాహన కలిగి ఉండాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (అఖండ భూమి):** పాఠశాల స్థాయి నుండే రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలపై అవగాహన కల్పించికోవాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో ఐడిఓసి సమావేశ మందిరంలో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ కు అవగాహన, క్విజ్ పోటీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవడంతో పాటు, తోటీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కుటుంబీకులకు, ఇరుగుపొరుగు వారికి తెలియపరుస్తూ అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో రోడ్ సేఫ్టీ అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని వివిధ 61 పాఠశాలల్లో 122 మంది అంబాసిడర్స్ లను నియమించడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరికీ డ్రైవింగ్ రూల్స్ తెలియడం వలన ప్రమాదాలను అరికట్టవచ్చని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహించడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించవచ్చున్నారు. జిల్లా ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, జిల్లాలో 520 గ్రామాలుండగా గత సంవత్సరం సుమారు 500 లకు పైగా ప్రమాదాలు జరిగాయని, ప్రతీ రోజూ ప్రతీ ఒక గ్రామంలో ప్రమాదం జరిగినట్లు అవగతం అవుతున్నదని అన్నారు. జిల్లాలో రెండు జాతీయ రహదారులున్నాయని, ప్రతీ వాహన చొదకుడు అప్రమత్తంగా వాహనాలను నడిపించాలన్నారు. ప్రమాదాలు చేసినవారికి కొత్త చట్టం ప్రకారం 10 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని తెలిపారు. రోడ్డు భద్రతా కార్యక్రమాలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలో 61 పాఠశాలల్లోని 122 మంది



విద్యార్థులను అంబాసిడర్స్ గా నియమించడం జరిగిందని, ప్రతీ ఒక్కరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, డిఎస్పీ నాగేశ్వర్ రావు, పోలీసు అధికారులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుంది

### సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి, జ్యోతి

### నిరుద్యోగం వృద్ధిరేటు పడిపోతుంది

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19 (అకాండ భూమి):** బిజెపి ప్రభుత్వం గత రెండుసార్లు అధికారంలో ఉండి కార్పొరేట్లకై వంత పాడుతూ సామాన్య ప్రజలకు, కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తూ వస్తుందని, ప్రస్తుతం ఎన్డీఏ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏర్పాటు చేసిన అదే తీరుగా వ్యవరిస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు జ్యోతి అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు సంఘ భవనంలో శనివారం సిపిఐ ( ఎం ) పార్టీ జిల్లా మహాసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వానికి ఓకే దేశం, ఓకే ఎన్నిక విధానం రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడమేనని ఆమె అన్నారు. బిజెపి ప్రభుత్వానికి నిరుద్యోగం, మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులపై లేని శ్రద్ధ ఒకే దేశం, ఒకే ఎన్నిక పై ఉందన్నారు. హర్యానాలో ఎన్నికలు జరుగుతున్న సమయంలో లైంగిక దాడి కేసులో అరెస్ట్ అయిన దేరా బాబాను పెరోల్ పై బయటకు పంపి ఎన్నికల ప్రచారంలో వాడుకున్నారన్నారు. ఒక కుటుంబం పై దాడి చేసి గర్భవతిగా ఉన్న మహిళలపై మానభంగం, అత్యాచారం చేస్తే అలాంటి వారికి గుజరాత్ ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టడం, బిజెపి పార్టీ ఇలాంటి వారికి వంత పడుతుందన్నారు. మహిళా బిల్లును పార్లమెంట్లో పెడితే ఆమోదించమని బిజెపి పార్టీ కరాకండిగా చెప్పిందని, ఇప్పటివరకు మహిళ బిల్లును ఆమోదించలేదన్నారు.




అలాంటిది ఒకే దేశం ఒకే ఎన్నికను మాత్రం నిర్వహించాలని పేర్కొంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు 18 శాతం తగ్గుతే భారత దేశంలో మాత్రం చమురుదరలను తగ్గించడం లేదన్నారు. దీంతో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి సామాన్యులకు భారంగా మారుతోందని ఆమె అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా కృషి చేయాలన్నారు.తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం వదిలి ఒక పార్టీపై ఒక పార్టీ విమర్శలు చేసుకోవడంతోనే కాలం సరిపెడుతున్నరన్నారన్నారు. గత పాలకులు ప్రజలకు సేవ చేయలేరని గత ఎన్నికల్లో వారిని పక్కకు పెట్టారని అదే పద్ధతిలో ఈ ప్రభుత్వం కూడా కొనసాగుతె వీరిని కూడా ప్రజలు పక్కన పెడతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడిచిన పూర్తి స్థాయిలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ఉచిత బస్సు, ఉచిత విద్యుత్ మినహా ఇతర హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. రైతుబంధు రుణమాఫీ 50 శాతం మాత్రమే చేసి మళ్లీ ఆ విషయం తీయడం లేదన్నారు. గత ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వలేదని, ఈ ప్రభుత్వం రేషన్ కార్డు ఇవ్వకుండా డిజిటల్ కార్డు ఇస్తామని కాలయాపన చేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో కామారెడ్డి ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కావాలో వాటిపై చర్చించి తీర్మానం చేయడం జరుగుతుందని అన్నారు.ఈ మహాసభల కు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏస్, రమ, జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు మోతిరాం నాయక్, చంద్రశేఖర్, రవీందర్, సురేష్ గోండ, నర్సింలు అరుణ్, యాదగిరి గౌడ్,అజయ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే మెగా రక్తదాన శిబిరం

### రక్తదాతలు చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి ముందుకు రావాలి..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19(అఖండ భూమి):** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరాన్ని ఆదివారం రోజున ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని చిన్నారులకు రక్తం దొరకక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని వారి ప్రాణాలను కాపాడాలని మంచి ఉద్దేశంతో ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ మరియు ఐవీఎఫ్




జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి లు రక్తదానం చేసిన రక్తదాతలను అభినందించడానికి రావడం జరుగుతుందని ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.రక్తదానం పట్ల ఉన్న అపోహలను విడనాడి చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు ఒక రక్తదాత చేసే రక్తంతో ఒక చిన్నారి ప్రాణాలను 15 రోజుల పాటు కాపాడవచ్చునని రక్తదాతలకు ప్రశంసా పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు రక్తదానం చేయాలనుకునేవారు మరిన్ని వివరాల కోసం 9492874006 నంబర్ కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహా అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్ ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్ ఉపాధ్యక్షులు జమీల్ హైమద్ డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ సలహాదారులు ఎర్రం చంద్రశేఖర్ రమణ లు పాల్గొనడం జరిగింది.

## నాణ్యమైన ధాన్యం తెచ్చి మద్దతు ధరను పొందాలి



**సూర్యాపేట, అక్టోబర్ 19,(అఖండ బూమి):** నాణ్యమైన ధాన్యాన్ని తెచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందుతూ రైతులు ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ బి. ఎస్. లత అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 8వ వార్డు కుసుమవారిగూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించగా 1వ వార్డు కుడకుడలో, 3వ వార్డు బీబీగూడెంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయా వార్డుల కౌన్సిలర్లు వేములకొండ పద్మ, ధరావత్ రవినాయక్లు ప్రారంభించి మాట్లాడారు. రైతులు మధ్య దళారులను నమ్మకుండా నేరుగా దాన్యం కొనుగోలు కేంద్రంలోనే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాకు రూ 2320, బి గ్రేడ్ ధాన్యం రూ 2203 సన్నరకం వడ్లకు రూ. 500లు కలిపి 2820 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతులు తేమ లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని మార్కెట్కు తీసుకొచ్చి మంచి ధరను పొందాలన్నారు. ఐకేపీ కేంద్రాల నిర్వాహకులకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కుసుమవారిగూడెంలో గంగ లింగారెడ్డి, కొర్రి నాగయ్య, రామకృష్ణ, టీఎంసీ శ్వేత, సీఓ సువర్న, ఆర్పీ కల్పన, 1వ వార్డు కుడకుడలో రేణుక, రోజా, కమిటీ సభ్యులు సుజాత, ప్రేమలత, 3వ వార్డు బీబీగూడెంలో ఆర్పీలు ఉమారాణి, నిర్మల, సరిత, బీబీ, ధరావత్ శాంతి తదితరులు ఉన్నారు.

## ఎసై తాజోద్దీన్ ని సన్మానించిన భజరంగ్ దళ్ సభ్యులు



**ఏటూరునాగారం, అక్టోబర్19( అఖండ భూమి ):** ఏటూరునాగారంలో శుక్రవారం రోజున తెల్లవారు జామున అక్రమంగా తరలిస్తున్న గోవులని పట్టుకొని, 5 గురిని ఆరేస్టు చేసి గోవులని గోశాలకి పంపిన ఏటూరునాగారం ఎస్ఐ తాజుద్దీన్ ని అభినందిస్తు శనివారం సన్మానం చేసిన జిల్లా కమిటీ, గ్రామ కమిటీ బజరంగ్ దళ్ సభ్యులు. ఇందులో భజరంగ్ దళ్ ములుగు జిల్లా కన్వీనర్ సుంకరి ప్రవీణ్, కార్యదర్శి సురేష్ , సంయోజక్ గార మహేష్, సూరక్ష ప్రముఖ గంప సాయి కిరణ్, గోసంరక్షణ శాఖ అధ్యక్షుడు లోటపేటల అజిత్, విద్యార్థి ప్రముఖ్ లక్కీ సాగర్, బిజెపి బిజె వైఎం మండల అధ్యక్షుడు పెయ్యాల రాకేష్, నవీన్, మాటూరి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యూత్ ఫెస్టివల్ - 2024 లో శ్రీనివాసా అటానమస్ , ఇంజనీరింగ్ కళాశాల

### విద్యార్థిని ప్రతిభ



**కాట్రేనికోన అక్టోబర్ 19( అఖండ భూమి ):** అమలాపురం సమీపంలో చెయ్యరు నందుగల శ్రీనివాసా అటానమస్ , ఇంజనీరింగ్ కళాశాల సి ఎస్ ఈ విభాగానికి చెందిన ద్వితీయ సంవత్సరం చదువుచున్న ఎం. ప్రియాంక అమలాపురం లో జరిగిన జిల్లా స్థాయి యూత్ ఫెస్టివల్2024 లో ల3%ణ% ప్రింటింగ్ అనే అంశంపై జరిగిన ఉపన్యాస విభాగంలో అసమాన ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి యూత్ ఫెస్టివల్ పోటీలకు ఎంపికైనది. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన సభలో సభాధ్యక్షులు, కళాశాల ప్రిన్సిపాల్ డా౹౹ ఎం.శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ, అనేక అభివృద్ధి చెందుతున్నా రంగములలో 3%ణ% ప్రింటింగ్ ప్రధాన పద్దతిగా ఉపయోగించి, ఆధునిక సాంకేతికత్ ను జోడించి వినియోగిస్తున్నారని, అటువంటి 3%ణ% ప్రింటింగి ప్రధానాంశంగా, విపులంగా విశదీకరించి జిల్లాస్థాయి యూత్ ఫెస్టివల్లో ప్రధమురాలుగా నిలిచిన ఎం. ప్రియాంక అభినందనీయురాలని ప్రశంశించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటర కరస్పాండెంట్ డివిఎస్ఎస్ వర్మ, కళాశాల పాలకవర్గ సభ్యులు సందీపిలు, కళాశాల విద్యాశాధికారిని డా? ఎస్ జయలక్ష్మి, కళాశాల ఒక సి ఎస్ ఈ భాగాధిపతి వి సాయి ప్రియి, వివిధ విభాగాధి పతులు , అద్యాపకులు, విద్యార్ధినీ విద్యార్థులు పాల్గున్నారు

## దేవి నవరాత్రుల సందర్భంగా జరిగే అన్న సంతర్పణకు రూ.5 వేలు చందా ఇచ్చిన డాక్టర్ చల్లా



**ఆలమూరు అక్టోబర్ 19 (అఖండభూమి):** మండల కేంద్రం ఆలమూరులోని దేవి కాలనీలో ఇటీవల దేవి నవరాత్రులు అత్యంత ఘనంగా జరిగినాయి. అనంతరం జరిగే అన్న సంతర్పణకు ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు రూ.5 వేలు చందాను ఉత్సవ కమిటీ వారికి శనివారం ఇచ్చారు. అన్నసంతర్పణ చేస్తున్నందుకు కమిటీ వారిని డాక్టర్ చల్లా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ రామానుజుల శేషగిరిరావు, మాజీ ఎంపిటీసీ డిపిరావు, సింగిరెడ్డి వెంకటేశ్వర్రావు, శెట్టి వెంకటేశ్వర్రావు, గోపాలపురపు వీర్రాజు, కుందికూరి మోహన్, అయినవిల్లి సత్తిబాబు, చీమల సతీష్, గోపాలపురపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి ఎస్ఐ పాపి నాయుడు

**అల్లూరి జిల్లా. డుంబ్రిగుడ. అక్టోబర్ 19. (అఖండ భూమి ):** పోలీసుల సూచించిన రహదారి నియమాలను పాటిస్తూ ప్రతీ ఒక్కరూ ఖచ్చితంగా తలకు హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపవలసిందిగా కోరుతూ... ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను వేగంగా నడిపి మీ ప్రాణాలకే కాకుండా ఎదురుగా వస్తున్న వారి ప్రాణాలకు ఇబ్బంది కలిగేలా వాహనాలు నడపకుండా ఉండడమే కాకుండ, ఎట్టి పరిస్థితులలోనూ మద్యం సేవించి వాహనాలను నడప వద్దని వాహనదారులకు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ పాపి నాయుడు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కుక్కల వ్యాప్తి నిరోధం కొరకై అధికారుల సమావేశం కార్యక్రమం



**నర్సీపట్నం, అక్టోబర్-19( అఖండ భూమి ):** కుక్కల వ్యాప్తిని నిరోధించే చర్యల్లో భాగంగా నర్సీపట్నం కు సంబంధించిన సంబంధిత అధికారులు సమావేశ కార్యక్రమంగా ఏర్పాటు కార్యక్రమం జరిగింది. ఈ మధ్యకాలంలో కుక్కల సమస్య అధికమవుతున్న కారణంగా వీటి నిరోధం కొరకై చర్యలు తీసుకునే విధంగా ఈ సమావేశం ఏర్పాటు ముఖ్య ఉద్దేశం అని ఈ సందర్భంగా తెలియపరచడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో కుక్కల వ్యాప్తి అభివృద్ధి చెందకుండా ఉండేందుకు కుక్కల సంతనోత్పత్తి వృద్ధి చెందకుండా కుక్కలకు నిరోధక టీకాలు ఏర్పాటుగా వంటివి జరుగుతుందన్నారు. అయితే ఇందులో భాగంగానే ఆపరేషన్ థియేటర్ వంటి ఇందు కొరకు స్థల పరిశీలనగా ఎనిమిదో వార్డు స్థల పరిశీలన జరిగినట్లుగా ఈ సందర్భంగా తెలియజేశారు. కుక్కల నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయడం ద్వారా కుక్కల వ్యాప్తి నిరోధించేలా చేయవచ్చు అన్నారు. అంతేకాకుండా వీధి కుక్కలకు, ఇళ్లలో పెంచుకుని పెంపుడు కుక్కలకు యాంటీ రేబిస్ వ్యాక్సిన్ ఇచ్చు ప్రక్రియ కార్యక్రమం మరల సోమవారం నుండి ప్రారంభమవుతున్నట్లుగా ఈ సందర్భంగా కూడా తెలిపారు. వీటి వలన కుక్కల వ్యాప్తి సంఖ్యను నియంత్రణ పరిచే విధంగా నివారించవచ్చని ఈ సందర్భంగా తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, నర్సీపట్నం సహాయ సంచాలకులు డాక్టర్ డబ్ల్యు రాంబాబు, కోటవుట్ల డాక్టర్ పి నరేష్, గొలుగొండ డాక్టర్ రమేష్ తదితర సిబ్బంది పాల్గొన్నట్లుగా తెలియపరచడం జరిగింది.

## గ్రామాల అభివృద్ధి కి పెద్ద పీట అన్న కూండ్రపు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 19 అఖండ భూమి:** కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లోనే గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని మాజీ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ కూండ్రపు అప్పలనాయుడు అన్నారు. శనివారం మండలంలో గల వైబి.పట్నం గ్రామంలో పల్లె పండగ వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూండ్రపు అప్పలనాయుడు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం హయాంలో గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసిందని ఆయన అన్నారు. వైబి.పట్నం గ్రామ అభివృద్ధికి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 20 లక్షల రూపాయలు మంజూరు చేశారని అన్నారు. అంతేకాకుండా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు మరికొన్ని నిధులు కేటాయిస్తానని స్పీకర్ హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా వేదికను కూల్చారని, కాని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సింగంపల్లి సన్యాసి దేముడు, ఏపీ.పురం ఎంపీటీసీ లోవరాజు, సీనియర్ టిడిపి నాయకులు వనిమిన సూర్యారావు, ఎంబి.పట్నం టిడిపి పార్టీ అధ్యక్షులు కిల్లాడ నూకరాజు, ఏపీ.పురం మాజీ సర్పంచ్ పారుపల్లి రామచంద్ర (రాము), పి. జగ్గంపేట తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతకాయల భాస్కరరావు, గ్రామ రెవెన్యూ కార్యదర్శి శేషు, ఏపీఓ పి. చిన్నారావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్ద బొడ్డేపల్లి మరిడిమాంబ కాలనీవాసుల కాలువలు, కరెంటు సమస్యలు పట్టించుకోవాలని స్థానికుల వినతి



**నర్సీపట్నం, అక్టోబర్-19( అఖండ భూమి):** పెద్ద బొడ్డు పల్లి నందు నివాసముంటున్న మరిడిమాంబ కాలనీవాసులు తమ వీధి నందు ఏళ్ల తరబడి హామీలకే తప్ప కార్యరూపం దాల్చకుండా కనిపిస్తున్న మురుగు కాలువలు, అలాగే వేలాడుతూ కనిపిస్తున్న కరెంటు తీగల సమస్యల పట్ల స్పందించే వారిగా కనిపించారు. ఇక్కడి మరిడిమాంబ కాలనీ 13 వార్డు నందు మురుగు కాలువ సమస్యలకు ఇంతవరకు సరైన సైడ్ కాలువ వంటివి లేవని ఈ కారణంగా భరించలేని చెడు వాసన, దోమల బాధలు తప్పడం లేదని అంటున్నారు. అయితే ఎన్నికల ముందు సమస్యల నిమిత్తం ఇచ్చిన వాగ్దానాలు సమస్యల రూపంగా ఎలాగున్న కాలువ సమస్యలు అలాగే ఉన్నట్లుగానే కనిపిస్తుండటం పట్ల వీరంతా తీవ్ర ఆవేదన చెందేవారిగా కనిపిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాలువ నిర్మాణాలు జరిపిస్తామని చెప్పిన వాగ్దానాలు హామీలు వరకేనా అని వాపోతున్నారు. కానీ తమంత మురుగు కాలువల కారణంగా పలు ఇబ్బందులకు గురి అవుతున్నామంటూ తెలియపరుస్తున్నారు. దీనికి తోడు అసలే వర్షాలు పడుతున్న కాలం కావడంతో ఇప్పటికే మురుగు కాలవలు పరిస్థితి ఇలా ఉన్న కారణంగా ముందు ముందు రోజుల్లో ఎలాంటి రోగాలు ప్రబులు తాయేమోనని ఆందోళన చెందుతూ భయం చెందుతున్నారు. కావున ఇకనైనా సంబంధిత అధికారులు కాలువల సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలంటూ కోరుకుంటున్నాం అంటున్నారు. అలాగే ఇక్కడే కాలనీ నందే చేతికి అందే ఎత్తులో కరెంటు తీగలు కిందకు వేలాడుతూ ప్రాణాపాయం పొంచి ఉన్న పరిస్థితిగా కనిపిస్తున్నాయని అంటున్నారు. ఇక్కడి వీధి రోడ్డు మార్గంగా దారిన పోయే వాహనదారులే గాని వీధి నందు నివసించువారు గాని ఎక్కడ కరెంట్ షాక్ వంటి ప్రమాదాలు ఏర్పడతాయేమోనని భయం చెందుతూ బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తుందంటున్నారు. ముఖ్యంగా వీధి రోడ్డు నందు వీధి పిల్లలు మహిళలు కొళాయి నీళ్ల కొరకై వచ్చి పోయే క్రమంలో కిందకి వేలాడుతున్నట్టు కనిపిస్తున్న ఈ కరెంటు తీగలు కారణంగా మరింత భయం చెందుతున్నామంటూ వ్యక్తపరుస్తున్నారు. ఇక్కడ ప్రాణాంతకంగా మారి కనిపిస్తున్న కరెంటు తీగల సమస్యలకు ఈ సందర్భంగా అధికారుల దృష్టికి తెలియపరుచుకుంటున్నామంటూ ఇక్కడి వీరంతా తెలియజేయడం జరిగింది.

# ఆలమూరు మండలంలో భక్తి శ్రద్ధలతో అట్లతద్ది వేడుకలు



**ఆలమూరు అక్టోబర్ 19 (అఖండభూమి):** శ్రీ క్రోధి నామ సంవత్సరం ఆశ్వయుజ బహుళ తదియ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలమూరు మండలంలోని వివిధ గ్రామాల్లోని మహిళలు శనివారం అట్లతద్ది పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. హిందూ సాంప్రదాయ ప్రకారం పెళ్లి చేసుకున్న ప్రతి యువతి తొలి అట్లతద్ది పర్వదినాన్ని అట్టహాసంగా భక్తి శ్రద్ధలతో గౌరీపూజ చేసుకోవడం రివాజుగా మారింది. వరుసగా ఐదేళ్ల పాటు అట్లతద్ది వేడుకలు నిర్వహిస్తే ఆ మహిళకు పరిపూర్ణత సార్ధకమవుతుందని పురాణ, ఇతిహాసాలు చెబుతన్నాయి. పెళ్లి కాని యువతులు మంచి భర్తను పొందాలని, వివాహితులు తమ సంసారం శుభప్రదం కావాలని, తమ భర్త దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకుంటూ గౌరమ్మతల్లికి పూజలు నిర్వహించారు. శివుడిని భర్తగా పొందాలని గౌరీదేవి చేసిన తొలి వ్రతం ఇదేనని పురాణాలు చెబుతున్నాయి. అందులో భాగంగా మహిళలు శనివారం వేకువ జామునుంచే కఠిక ఉపవాసం ఉండి రాత్రి చంద్రోదయం అయిన తరువాత విందు ఆరగించారు. ముత్తైదువులకు అట్లు, అరటి పండ్లు వాయినాలు ఇచ్చి ఇంటి వద్ద ఏర్పాటు చేసుకున్న దేవుని మందిరంలో గౌరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. "అట్లతద్ది ఆరట్లు...ముద్దపప్పు మూడట్లో" అంటు తెలుగింటి ఆడపడుచులు ఎంతో సంతోషంగా జరుపుకునె పండుగ అట్లతద్ది. ఈ పండుగను గోరింటాకు పండుగ, ఉయ్యాల పండుగ అని కూడా పిలుస్తారు. దీంతో గ్రామాలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుని భక్తిభావంతో అలరారింది. అలాగే అట్లతద్ది సాంప్రదాయ పూజలు అనంతరం మహిళలు సమీపంలోని చెరువులు, కాలువ రేవులలో పూజలు చేసి గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా అట్లతద్ది పర్వదినాన్ని పురస్కరించుకుని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన స్థానిక మహిళలు అంతా ఒక చోటకు చేరి అప్యాయంగా పలుకరించుకుని పరిపూర్ణమైన భక్తి భావంతో పూజలను నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అలాగే ఆయా గ్రామాల్లోని హిందూ ఆలయాలు అట్లతద్ది పర్వదినాన్ని పురస్కరించుకుని మహిళా భక్తులతో కిక్కిరిసి పోయాయి.

## అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆదాయం లెక్కింపు





**అమలాపురం/సఖినేటిపల్లి అక్టోబర్ 19 (అఖండభూమి):** సఖినేటిపల్లి మండలం అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నందు హుండీలు తెరచి లెక్కించగా 106 రోజులకు గాను 2024 జూలై 06, నుండి 2024 అక్టోబర్,19. వరకు ప్రధాన ఆలయ హుండిలకు రూ 36,37,308,గుర్రాలక్క అమ్మవారి హుండీ ద్వారా రూ. 22,379. అన్నదానం హుండిల ద్వారా రూ.56,625. మొత్తం రూ 37,16,312. ఆదాయం. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా దేవదాయ శాఖ అమలాపురం పర్యవేక్షణ అధికారి జె. రామలింగేశ్వర రావు,రాజోలు గ్రూపు దేవాలయాల ఈవో ఎన్వి.ఎస్.ఎన్వీ ప్రసాద్ రాజు, సర్పంచ్ కొండ జాన్ బాబు,ఎంపీ.టీ.సీలు బైరా నాగరాజు, పి భాస్కర్ రావు, సీహెచ్ బాబురావు పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది హుండీలు తెరచి లెక్కింపు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆలయ పరివేక్షకులు విజయ సారథి, సిబ్బంది, అంతర్వేది, ఆత్రేయపురం సేవకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామాల అభివృద్ధి

### చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ



**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 19 (అఖండ భూమి):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లె పండగ కార్యక్రమాన్ని ఈరోజు గొలుగొండ మండలం చోద్యం గ్రామ పంచాయతీలో కూటమి నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. చోద్యం గ్రామంలో ముప్పై లక్షల రూపాయలతో సీసీ రోడ్లు నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ ఆదపురెడ్డి గోపాల కృష్ణ మరియు మాజీ జెడ్పీటీసీ చిటికెల తారక వేణుగోపాల్ భూమి పూజ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం సీసీ రోడ్లు మంజూరు చేయడంపై పంచాయతీ ప్రజలంతా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు అడిగర్ల సోమి నాయుడు, మండల బీసీ సెల్ అధ్యక్షులు దేవాడ శేషు , టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నాతిరెడ్డి అప్పల నాయుడు , మాజీ ఎంపీటీసీ మాధవరావు , చెన్నారెడ్డి తదితరులతో పాటుగా సచివాలయ సిబ్బంది మరియు మహిళలు పాల్గొన్నారు.

## రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకరన్ కలిసిన

### ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి ఎనుముల నాగేశ్వరరావు



**త్రిపురాంతకం అక్టోబర్ 19 అఖండ భూమి:** ఏపీ సచివాలయంలో రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా లంక దినకరన్ రని ఎర్రగొండపాలెం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ ఎనుముల నాగేశ్వరావు జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రు పిచ్చయ్య జిల్లా వైస్ ప్రెసిడెంట్ గంధి సత్యనారాయణ బీజేవైఎంఐటి సెల్ రాష్ట్ర కన్వీనర్ జీవి రెడ్డి ఎర్రగొండపాలెం మండల అధ్యక్షుడు మాదాల సూర్యనారాయణ పెద్దారవీడు మండల అధ్యక్షుడు బి కోటిరెడ్డి దోర్నాల మండల అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని కేంద్ర రాష్ట్ర సంక్షేమ అభివృద్ధి పథకాలను పేదలకు రైతాంగానికి అందేలా కృషి చేయాలని ఆయన సూచించారు

## ఎపి.ఎం.ఎఫ్ ఆహ్వానపత్రిక ఆవిష్కరించిన అయితాబత్తుల ఆనందరావు



**అమలాపురం అక్టోబర్ 19 (అఖండభూమి):** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేష న్ (ఎపి.ఎం.ఎఫ్) డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా శాఖ మహాసభ ఈ నెల 27వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు అమలాపురం కిమ్స్ హాస్పిటల్ అండ్ మెడికల్ కాలే జి మీటింగ్ హాలులో నిర్వహిస్తారని. ఈ మహాసభ ఆహ్వాన పత్రికను అమలాపురం ఎమ్మె ల్యే. అయితాబత్తుల ఆనంద రావు శనివారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఎపి.ఎం.ఎఫ్ మహాసభ విజయవంతం కావా లని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ ఉపాధ్య క్షులు చెల్లుబోయిన శ్రీనివాస్, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు,చొల్లంగి అప్పాజీ,గుత్తుల వెంకట రమణమూర్తి, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## చిక్కం సత్తిరాజుఅన్నదాన సత్రం వ్యవస్థాపకుని వర్ధంతి





**అమలాపురం/ఉప్పలగుప్తం అక్టోబర్ 19 (అఖండభూమి):** ఉప్పలగుప్తం లోని చిక్కం సత్తరాజు అన్నదాన సత్రం వ్యవస్థాపకుడు స్వర్గీయ సత్తిరాజు వర్ధంతిని శనివారం ఆయన కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గొల్లవిల్లిలొగల సి.ఎస్.ఆర్ యం.ఎస్.ఎం కాలేజిలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పేదలకు చీరలు, దుప్పట్లు,పంచెలు, బియ్యం పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సెక్రటరీ చిక్కం వీరవెంకట వరప్రసాద్, జాయింట్ సెక్రటరీ పొత్తూరి వెంకటపతిరాజు,ప్రిన్సిపల్ కంచుమర్తి బాలజీ,చిక్కం సూర్యనారాయణ మూర్తి, చిక్కం నాగేశ్వరరావు, చిక్కం గోపాలకృష్ణ,వైస్ ప్రిన్సిపాల్ టి.డి ఈశ్వరరావు,చిక్కం విశ్వ నాధం,చిక్కం పద్మనాభం, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం లక్ష్యం



**గొలుగొండ అనకాపల్లి జిల్లా అక్టోబర్ 19 (అఖండ భూమి):** అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పల్లె పండుగ కార్యక్రమం లో బాగంగా కొత్త ఎల్లవరం గ్రామ పంచాయతీ లో కూటమి ప్రభుత్వం నాయకులు ఆధ్వర్యంలో సిసి రోడ్లుకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు రాష్ట్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో 14వ తారీకు నుంచి 20వ తారీకు వరకు పల్లె పండుగ కార్యక్రమం చేపట్టాలని ఆదేశాల మేరకు గ్రామంలో 10 లక్షల రుపాయలు నిధులు తో సిసి రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టడం జరిగిందని కుటమి సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో ఎల్లవరం గ్రామ సర్పంచ్ కొల్లు రాంబాబ, గ్రామ పార్టీ అధ్యక్షుడు శెట్టి శివకుమార్, కసిమి బాబురావు, మహేష్ , పాకలపాడు మాజీ సర్పంచ్ కామిరెడ్డి రామన్న , , రావణాపల్లి సర్పంచ్ కొల్లు సత్యనారాయణ , ఏటిగైరంపేట సర్పంచ్ బిడిజాన రామకృష్ణ , తెలుగు యువత అధ్యక్షుడు కర్రి నాయుడు , మండల పార్టీ ఉపాధ్యక్షుడు కొల్లు గోవింద, కసిమి టీడీపీ నాయకుడు బాబురావు,గుండుపాల మాజీ సర్పంచ్ గుమ్మడి చిన్నబ్బాయి , నల్లబెల్లి స్వామి, అల్లు స్వామి గారు మరియు మండల నాయకులు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రెడ్డిపల్లి గ్రామంలో పల్లె పండుగ..

### అభివృద్ధి పనులకు శంకు స్థాపన....



**అమలాపురం అక్టోబర్ 19 (అఖండభూమి):** అమలాపురం రూరల్ మండ లం రెడ్డిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమానికి సంబంధించి పలు అభివృద్ధి పనులకు స్థాని క శాసనసభ్యులు ఆనందరావు శనివారం భూమి పూజ చేశారు.గ్రామంలో రహదారి నిర్మాణానికి 12 లక్షల నిధులు కేటాయించడంతో ఆ పనులు నిర్మాణానికి భూమి పూజ నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ రహదారుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల నిధులను కేటాయించడం జరుగుతుందని అన్నారు.నాణ్యతకు ప్రాధాన్య తిస్తూ రహదారి నిర్మాణం చేపట్టాలని కాంట్రాక్టర్ ను ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్, ఎంపీ. డీ.వో యు.బాజిరాజు,టిడిపి నాయకులు మెట్ల రమణ బాబు, బొర్రా ఈశ్వరరావు, కొలిశెట్టి జయప్రకాష్, ఎంపీ. టీ.సీ ఆదిలక్ష్మి,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు కరాటం సూర్య భాస్కరావు,కొలిశెట్టి విజయ్, కొలిశెట్టి వీర వెంకట రమణ,గుర్రం ధర్మరాజు,టి. దుర్గారావు,గ్రామ కార్యదర్శి స్వాతి, వీ.ఆర్వో గంధం దొర బాబు,సచివాలయం సిబ్బంది నల్లా సతీష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఆర్. జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు: ఎస్సై అవినాష్



**కాట్రేనికోన అక్టోబర్ 19 (అఖండభూమి):** ఈ నెల 21వ తేదీన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కాట్రేనికోన పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహిస్తున్నామని ఎస్సై అవినాష్ శుక్రవారం తెలిపారు. భారతదేశంలో పోలీస్ శాఖ, త్రివిధ దళాలకు చెందిన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ శాఖలు చేస్తున్న సేవలు, ప్రాణ త్యాగాలపై సందేశాత్మక చిత్రాలను రూపొందించి పంపించాలని ఎస్సై కోరారు.

## గిరిజన గూడెల్లో వైద్యశిబిరం




**ఎర్రగొండపాలెం అక్టోబర్ 19 (అఖండభూమి):** యర్రగొండపాలెం మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న పోతురాజు పెంట, గౌతమబుద్ధుని కాలనీ, పుల్లయ్య కుంట తదితర గిరిజన గూడేల్లో వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ వి కోటా నాయక్ ఆధ్వర్యంలో శనివారం వైద్య శిబిరాలను నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్ మల్లిక ఆ మూడు గూడేల్లోని గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు పంపిణీ చేశారు. గర్భిణీలకు,చిన్నారులకు వ్యాక్సిన్లు వేశారు. రక్తహీనతతో బాధపడుతున్న రోగులకు ఐరన్ మాత్రలు,టానిక్ లు,ప్రొటీన్ పౌడర్లు పంపిణీ చేశారు.జ్వరాలపై సర్వే నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది టి రమణమ్మ, లక్ష్మీదేవి.బయమ్మ, నలగాటి వెంకట్రామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, విద్యార్థుల హాజరు తప్పనిసరి.. ఏంఎవో



**అల్లూరి జిల్లా. దుంబ్రిగుడ. అక్టోబర్ 19. (అఖండ భూమి ):** ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు ప్రతీ రోజు వేయాలని, ఒక వేళ వేయని పరిస్థితిలో సమస్య తెలియ జేయాలనిఏఎంవో కె. భాస్కరరావు తెలిపారు. అదే విధంగా టిపిడి కోర్సు (ఫిర్కి యాప్ )ఏపిఏఏఆర్, వీరగడ, టీచ్ టూల్ మొదలగు ప్రోగ్రాం వెంటనే ప్రతీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా డోమంగి, పరిడి, పలు పాఠశాలలను పరిశీలించారు.

## జనసేన తీర్థం పుచ్చుకున్న కల్వకొలను తాతాజీ




**అమలాపురం అక్టోబర్ 19 (అఖండభూమి):** అమలాపురం సాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కార్మికుల కు తోపుడు బండి దగ్గర నుండి షాపులు యజమానుల వరకు ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా నేనున్నానంటూ ముందుండే నాయకుడు కల్వకొలను తాతాజీ కాంగ్రెస్ పార్టీలో ఎంతగానో సేవలందించి మెగాస్టార్ చిరంజీవి స్థాపించిన పార్టీ ప్రజారాజ్యం లో జాయిన్ అయ్యి. తర్వాత అదే పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసిన ప్పటినుండి కాంగ్రెస్ లోనే కొన సాగుతూ తన మిత్రులు సహ చరులు జనసేన పార్టీలో ఉన్న టువంటి నాయకులు కొంత మంది పిలుపుమేరకు అమలాపురం నుండి జనసేన పార్టీలో జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వ ర్యంలో జనసేన పార్టీ కండువా కప్పుకుని జనసేన తీర్థం పుచ్చుకున్నారు.అమలాపురం నుండి తన సహచరులతో అట్టహాసంగా బయలుదేరి విజయవాడ చేరుకుని జనసేన పార్టీలో జాయిన్ అయ్యారు కల్వకొలను తాతాజీ తో పాటు జనసేన నాయకులు లింగోలు పండు ఏడిద శ్రీను డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఉన్నటువంటి కొంత మంది ముఖ్య నాయకులు తాతాజీ వెంట ఉన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్ట్



**యానాం అక్టోబరు19 (అఖండ భూమి):** యానాం నియోజకవర్గ పరిధిలో గంజాయిని విక్రయిస్తున్న నలుగురు యువకులను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ- రాజశేఖరన్ తెలిపారు ఈ ఘటనకు సంబంధించి వివరాలను విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ యానం రీజెన్సీ స్కూల్ కు వెళ్లే దారి పరిసర ప్రాంతం లో నలుగురు యువకులు గంజాయిని విక్రయిస్తుండగా క్రైమ్-టీం దాడిచేసి పట్టుకున్నట్లు తెలి పారు.ఈ సందర్భంగా యానాం ఫెర్రీరోడ్డుకు చెందిన సంగాడి మహేష్ బాబు, తాళ్లరేవు మండలం సీతారామపురంకు చెందిన గెడ్డం రాజు, అయ్యన్న నగర్ కు చెందిన పెసింగి నాని, పెనుపోతు విజయదుర్గావరప్రసాద్ లను అరెస్ట్ చేసి వారివద్దనుంచి 500 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకొని అరెస్టుచేసి నిందితులను యానాం సబ్ కోర్ట్ కు హాజరుపరచగా రిమాండ్ విధించారని నిందితులు నలుగురూ 21నుంచి 25 ఏళ్ల వయసు ఉన్నవారు,ఈ కార్యక్రమంలో ఎస్పీ రాజశేఖరన్,సి.ఐ- షణ్ముగం,ఎస్సై- మురుగానందం,జాన్సీ,దుర్గారావు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిద్రపోతున్న యానం పరిపాలనా యంత్రాంగం

### ప్రజా-పనులశాఖ మున్సిపాలిటీ అధికారులపై మండిపడ్డ మహిళలు.



**యానాం అక్టోబరు 19 (అఖండ భూమి):** త్రిలోక సంచారి అయిన నారదముని ప్రోద్బలంతో గౌరీదేవి శివుని పతిగా పొందగోరి మొదటిసారిగా చేసిన విశిష్టమైన వ్రతమే అట్లతద్ది.స్త్రీలు సౌభాగ్యం కోసమై చేసుకునే వ్రతం చంద్రారాధన ప్రధానమైన చంద్రకళల్లో కొలువై వున్న శక్తి అనుగ్రహం చేత స్త్రీ సౌభాగ్యం పెరుగుతుందని కుటుంబంలో సుఖశాంతులు వర్ధిల్లుతాయని నవగ్రహాల్లోని కుజుడికి అట్లంటే మహాప్రియం అట్లను ఆయనకు నైవేద్యంగా పెడితే కుజదోష పరిహారమై సంసార సుఖంలో ఎటువంటి అడ్డంకులూ రావని నమ్మకం ఋతుచక్రం సరిగా వుండేలా చేసి కాపాడతాడని అందువల్ల గర్భధారణలో ఎటువంటి సమస్యలూ వుండవని నమ్మకం. శనివారం అట్లతద్ది సందర్భంగా యానంలో మహిళలు గౌరమ్మతల్లిని పూజించేందుకు యానం రాజీవ్ బీచ్- గోదావరి వద్దకు వెళ్లగా స్నానాలు చేసే పుష్కరస్నాన ఘట్టం-రాజీవ్ బీచ్లో మొన్న వచ్చిన వరదకు పూర్తిగా జిగురుమట్టి- చెత్త-పేరుకుపోవడంతో ఇబ్బంది పడ్డ మహిళలు.వరదలు వచ్చి నెలలు గడుస్తున్నా ఇంకా మట్టిని- చెత్తను గాని తొలగించక-శుభ్రం చేయక కనీసం బ్లీచింగ్ కూడా కొట్టించక యానం పరిపాలన యంత్రాంగం ఉందని ఈ రోజున మహిళలందరూ అనేక ఇబ్బందులు పడుతూ గోదావరి వద్ద పూజలు నిర్వహించారు.పూజలు చేసేందుకు గోదావరి దగ్గరికి వెళ్లిన మహిళలు కొందరు జిగురు మట్టిలో జారిపోయి ప్రమాదాలు జరిగాయి యానాం చరిత్రలోనే ఇటువంటి రోజు చూడలేదని, నియోజవర్గంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడవలసిన అధికారులు నిద్రపోతున్న వైనం అని ఆవేదన వ్యక్తం చేసిన మహిళలు.యానంలో మహిళలపట్ల అధికారులకు ఉన్న చిత్తశుద్ధి ఈఅట్లతద్ది సందర్భంగా బట్టబయలైందని మహిళలందరూ ఈ రోజున పూజకు యానం రాజీవ్ బీచ్ వస్త్రారని అధికారులకు తెలిసినా బీచ్ లో ఉన్నటువంటి చెత్తా-చెదారం ఏమాత్రం తొలగించకుండా మహిళలను అగౌరవపర్చిన అధికారులకు- ఉన్నతాధికారులు ప్రజలకు సరైన సమాధానం చెప్పే రోజు దగ్గరలో ఉందని ఈ సందర్భంగా మహిళలు హెచ్చరించారు.ప్రజలు చెల్లించే పన్నులతో జీతాలు తీసుకుంటూ ఏసీ రూములలో కూర్చుంటున్న అధికారులు రాబోయే కార్తీకమాసం రోజుకైనాయానం రాజీవ్ బీచ్ పుష్కర స్నానఘట్టం పై దృష్టిపెట్టి శుభ్రం చేసి ప్రజలకు సమస్యలపై- క్షేమాలపై పనిచేసే విధంగా అధికారులు పనిచేయాలని ఈ సందర్భంగా మహిళలు అధికారులను హెచ్చరించారు.

## ఇల్లందులో విలేకరిపై దాడి అమానుషం

### దాడిని ఖండించిన పాత్రికేయ సంఘాలు, పాత్రికేయులు జిల్లా ఎస్పీ రోహిత్ రాజును కలిసి వినతి పత్రం అందజేత



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19(అఖండభూమి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో గురువారం రాత్రి విలేఖరి సుదర్శన్ పై దుండగులు మారనాయుధాలతో దాడి చేయడం అమానుషమని కొత్తగూడెం పాత్రికేయ సంఘాలు,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాత్రికేయులు తీవ్రంగా ఖండించారు.సుదర్శన్ పై దాడిని నిరసిస్తూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని,ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పాత్రికేయ సంఘాలు పాత్రికేయులు శనివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.సుదర్శన్ పై దాడి జరిగిన కొన్ని గంటల్లోనే నిందితులను అరెస్టు చేయడం అందుకు ఎస్పీ చొరవ తీసుకున్నందుకు పాత్రికేయులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ పాత్రికేయులతో మాట్లాడారు.ఇటువంటి సంఘటనలు మునుముందు పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని పాత్రికేయులకు సూచించారు.జిల్లా వ్యాప్తంగా పాత్రికేయులు విధి నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఎవరైనా దాడి చేసే అవకాశాలు ఉన్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలని పాత్రికేయులకు సూచించారు.ఎస్పీని కలిసి వినతి పత్రం అందజేసిన వారిలో టి.యు.డబ్ల్యూ.జె (టి జె ఎఫ్ )143 జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి షఫీ,జిల్లా సహాయ కార్యదర్శి అచ్చి ప్రభాకర్ రెడ్డి,టెంజు జిల్లా అధ్యక్షులు వట్టికొండ రవి, టి.యు.డబ్ల్యూ.జె (ఐజేయు )ఇమంది ఉదయ్ కుమార్, ఉపాధ్యక్షులు ఎర్ర ఈశ్వర్, జాయింట్ సెక్రెటరీ సత్యానంద్,టి.యు.జె.ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోనిశెట్టి రమేష్, నాయకులు దాసరి వెంకటేశ్వర్లు(డివి),చిన్న పత్రికల ప్రధాన కార్యదర్శి అబ్బల్ పఠాన్,సీనియర్ పాత్రికేయులు మోటమర్రి రామకృష్ణ,సీమకుర్తి రామకృష్ణ,ఆదాబ్ హైదరాబాద్ ఉమ్మడి ఖమ్మం జిల్లా స్టాప్ రిపోర్టర్ శ్రీనివాస్,మన తెలంగాణ జిల్లా స్టాఫర్ క్రాంతి కుమార్,వార్త సురేష్,ఆదాబ్ సింగరేణి ప్రతినిధి ఠాకూర్ సింగ్, డేవిడ్ జాన్సన్ బాబు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు వివిధ పాత్రికేయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ తోనే గ్రామాల అభివృద్ధి



**నర్సీపట్నం, అక్టోబర్-19( అఖండ భూమి ):** పల్లె పండుగ కార్యక్రమాలతోనే గ్రామాలు అభివృద్ధి పదం వైపుగా అడుగులు వేస్తున్నట్లుగా స్థానిక నాయకులు తెలియపరిచారు. గ్రామాల అభివృద్ధి పై ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల పట్ల ప్రజలంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు అన్నట్లుగా ఈ సందర్భంగా స్థానిక నాయకులు తెలియజేశారు. రత్నంపేట పంచాయతీ గ్రామంలో గ్రామ ఉపాధి అసిస్టెంట్ బచ్చలి లోవరాజు ఆధ్వర్యంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా భూమి పూజ కార్యక్రమం జరిపారు. స్థానిక సర్పంచులు ఉప సర్పంచులు కూటమి నాయకులు బిజెపి నాయకులు అధ్యక్షత వహించారని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజల సౌకర్యార్థం కూటమి ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాల పట్ల దృష్టి సారించే విధంగా అడుగులు వేస్తుందని తెలియపరచడం జరిగింది.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులుగా బచ్చలి లోవరాజు, స్థానిక సర్పంచ్ పాటినూక రత్నం, కూటమి నాయకులు శంకర్రావు,కొనసవరాజు, అచ్చి నాయుడు,శివ, లవ రాజు,బిజెపి నాయకులు అరిమల రాజబాబు, రామచంద్రరావు,గ్రామస్తులు బచ్చలి చిన్న తల్లి,బచ్చలి రాజు,బచ్చలి రామలక్ష్మి, సాయి లక్ష్మి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు అన్నట్లుగా తెలియపరచడం జరిగింది.

## ఐటీడీఏ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి గిరిజన క్రీడల ఎంపికల కార్యక్రమం

### పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 19(అఖండభూమి):** పాల్వంచ మండలం కిన్నెరసాని గ్రామంలో గవర్నమెంట్ టి. డబ్ల్యూ.ఏ.హెచ్.ఎస్ కిన్నెరసాని స్పోర్ట్స్ పాఠశాల మైదానంలో శనివారం ఐటీడీఏ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి గిరిజన క్రీడల ఎంపికల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ఐటిడిఏ పి ఓ శ్రీ రాహుల్ మాట్లాడుతూ...యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలి.క్రీడలో ఆడడం వల్ల యువతకి ఆరోగ్యానికి మంచిది.ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు చేతుల మీదుగా క్రీడలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### త్రిపురాంతకం పంచాయితీ ప్రాంగణం లో

## ఆసంఘటిత కార్యక్రమాలు పాల్పడొద్దు



**త్రిపురాంతకంలిఅఖండ భూమి అక్టోబర్ 19:** త్రిపురాంతకం గ్రామ పంచాయతీలో ఉన్న పాత పంచాయతీ కార్యాలయం లో చుట్టూ ప్రక్కల వ్యాపారస్తులను, అక్కడ వున్నా ప్రజలను ఎంపీడీఓ జి రాజు కుమార్, ఇ ఒ పి ఆర్ డి రామ సుబ్బయ్య పిలిపించి ప్రభుత్వ కార్యాలయాల దగ్గర లోపల గాని చుట్టూ ప్రక్కల గాని ఎవరైన అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన అధికారులు.

## అల్లరి మూకలపై దృష్టి పెట్టండి సారూ





**వెల్దుర్తి అక్టోబర్ 19 (అఖండ భూమి) :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణం నందు అల్లరి మూకలపై పోలీసులు దృష్టి సారించాలని విద్యార్థినిల తల్లిదండ్రులు కోరుతున్నారు. వెల్దుర్తి పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాల నందు ఇంటి గంట కొట్టగానే అల్లరి మూకలు పాఠశాల విద్యార్థినిల కోసం ఎదురుచూస్తున్నారు. తర్వాత విద్యార్థినిల వెంటబడి బైకుల మీద వస్తు కామెంట్ చేస్తున్నారు. బైకుల ద్వారా విద్యార్థినీలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అల్లరి మూకలను చూసి విద్యార్థినీలు ఇబ్బందులు పడుతున్నారు. పల్సర్ బైక్ మీద వచ్చి ఏపీ 39, ఎస్ యు 3650 అనే నమ్మరు గల బండి ద్విచక్ర వాహనదారుడు పల్సర్ బైక్ తో హల్చల్ లేపుతూ ప్రయాణికులను, పాదాచారులను ఇబ్బందులకు గురి చేశాడు. ప్రతిరోజు విద్యార్థినీల ఇంటి బెల్లు కొట్టే సమయంలో పోలీస్ అధికారులు సివిల్ డ్రెస్ లో దృష్టి సారించాలని విద్యార్థి నీళ్ల తల్లిదండ్రులు పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## తిప్పన పుట్టుకలో ఎంఈఓ వార్షిక తనిఖీ



**ఇచ్ఛాపురం అక్టోబర్ 19 (అఖండ భూమి) :** మండలంలోని తిప్పనపుట్టుగ ప్రాథమికోన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి కే అప్పారావు శనివారం వార్షిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీరాల భాగంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు వేసి వారి విద్యా ప్రమాణాలను పరీక్షించారు. ఆంధ్ర భాషా నైపుణ్యాలపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఎంఈఓ ఆదేశించారు. అభ్యసనా సామర్థ్యాల పెంపు కోసం తీసుకోవాల్సిన పలు చర్యలను సూచించారు.

## ఆదివారం వారణాసిలో ప్రధాని మోడీ పర్యటన




ప్రధాని మోడీ సొంత నియోజకవర్గం వారణాసిలో పర్యటించనున్నారు. రూ.6,100 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అలాగే ఆర్‌జే శంకర్ కంటి ఆస్పత్రిని కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు శంకర కంటి ఆస్పత్రిని ప్రారంభిస్తారు. సాయంత్రం 4:15 గంటలకు వారణాసిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సం, శంకుస్థాపన చేయనున్నారు. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంపై జీఎస్టీ మినహాయింపు. వారణాసి కమీషనర్ కౌశల్ రాజ్ శర్మ మాట్లాడుతూ.. అక్టోబర్ 20న వారణాసిలో జరిగే బహిరంగ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తారన్నారు. అలాగే 23 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మోడీ ప్రసంగిస్తారని చెప్పారు.



# నిధి అగర్వాల్.. ఒకేరోజు రెండు పెద్ద సినిమాలతో ఇలా

యంగ్ హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రస్తుతం తన డెడికేషన్ తో అందరి ప్రశంసలు అందుకుంటోంది. ఒకే రోజు రెండు బిగ్ బడ్జెట్ చిత్రాల్లో నటించడం అంటే ఈ రోజుల్లో అంత సాధారణమైన విషయం కాదు. అయితే నిధి అగర్వాల్ ఈ టాస్క్‌ను ఎంతో సాఫీగా పూర్తి చేయగలిగింది. ఆమె అందుకు ఎంతో ఇష్టపూర్వకంగా హాజరై ప్రొఫెషనల్ మైండ్‌సెట్‌తో వ్యవహరించిందని తెరపై కనిపిస్తోంది.హీరోయిన్‌గా ఎప్పుడూ కొత్తదనంతో కనిపించాల్సిన బాధ్యత నిధిపై ఉంది. ముఖ్యంగా పెద్ద చిత్రాల్లో నటిస్తే, ఎలాంటి ఆటంకం లేకుండా షూటింగ్ టైమ్ ను కాపాడుతూ సహ నటీనటులు, దర్శక నిర్మాతల సమయాన్ని వృథా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుంది. ఈ క్రమంలో నిధి అగర్వాల్ తన ప్రొఫెషనలిజాన్ని మరోసారి నిరూపించింది.ప్రస్తుతం నిధి అగర్వాల్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న "హరి హర వీర మల్లు" సినిమాలో ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఈ సినిమాలో ఆమె ఒక పీరియాడికల్ ప్రిన్సెస్ పాత్రలో కనిపించనుంది. అంతేకాకుండా యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న "ది రాజా సాబ్" సినిమాలో ఒక కీలక పాత్రలో నటిస్తోంది. ఈ రెండు సినిమాలు భారీ బడ్జెట్‌తో రూపొందుతున్నాయి.అయితే, ఈ రెండు చిత్రాల్లో భాగం అవుతూ ఒకే రోజు రెండు సిటీల మధ్య ప్రయాణించడం ఆమెకు ఓ ఛాలెంజ్‌గా మారింది. ఒకే రోజులో విజయవాడలో "హరి హర వీర మల్లు" షూట్‌లో పాల్గొని, ఆ వెంటనే హైదరాబాద్‌కు ప్రయాణించి "ది రాజా సాబ్" షూటింగ్‌కు హాజరవ్వాల్సి వచ్చింది. అంతే కాకుండా ఈ రెండు పాత్రల మధ్య వ్యత్యాసం కూడా ఉంది."హరి హర వీర మల్లు"లో ఆమె ఒక పీరియాడికల్ లుక్‌లో ఉంటే, "ది రాజా సాబ్"లో ఒక స్టైలిష్ గ్లామరస్ గర్ల్ కనిపించనుంది. ఈ రెండు పాత్రల కోసం నిధికి లుక్, బాడీ లాంగ్వేజ్ లో మార్పులు వేగంగా తీసుకు రావాల్సి ఉంటుంది. ఇంత క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా నిధి అగర్వాల్ తన పనితీరుతో అందరి మన్ననలు పొందింది. రెండు పాత్రల కోసం ప్రొఫెషనల్‌గా, శ్రద్ధగా పనిచేయడం ఆమె ప్రత్యేకత.ఆమె డెడికేషన్‌ను మెచ్చుకుంటూ ఫిల్మ్ ఇండస్ట్రీలో పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇలాంటి సమయస్ఫూర్తితో పని చేయడం వల్లే ఆమె ప్రొఫెషనల్ కెరీర్‌లో ముందుకు దూసుకుపోతోందని అనిపిస్తోంది. ఇక ఈ రెండు సినిమాలపై అమ్మడు భారీ ఆశలు పెట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద సినిమాలు సక్సెస్ అయితే ఆమెకు ఇండస్ట్రీలో మరిన్నీ అవకాశాలు పెరిగే ఛాన్స్ ఉంటుంది.

# డెనిమ్ షార్ట్ లో అందాల ఈషా

తెలుగు అమ్మాయి అయినప్పటికీ, తన అందంతోనూ, టాలెంట్ తోనూ ఆమె తమిళం సహా ఇతర భాషల్లో కూడా అవకాశాలు అందుకుంటోంది. సోషల్ మీడియాలో ఎప్పుడూ చురుకుగా ఉండే నటి ఈషా రెబ్బా, తాజాగా షేర్ చేసిన ఫోటోలు మరోసారి అభిమానులను ఆకట్టుకున్నాయి. అంటూ క్యాప్షన్ పెట్టిన ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఫోటోల్లో ఈషా సింపుల్ టీషర్ట్, డెనిమ్ షార్ట్ ధరించి, తన ఫిట్‌నెస్ పై కృషిని స్పష్టంగా చూపిస్తున్నారు. ఆ మధ్య జిమ్ లో వర్కౌట్స్ చేసిన తర్వాత తీసిన కొన్ని ఫోటోలు బాగా వైరల్ అయిన విషయం తెలిసిందే. ఫోటోలలో ఆమె ముఖంపై చెమట కనబడటం, ఫిట్ గా ఉండేందుకు ఆమె ఎంత కష్టపడుతున్నారో చెప్పకనే చెబుతోంది. ఇక ఇప్పుడు అమ్మడు మరోసారి ఆ రేంజ్ లో లెగ్స్ అందాలతో షాక్ అయ్యేలా స్టిల్ ఇచ్చింది. ఈషా తన అందంతో పాటు ఫిట్‌నెస్ విషయంలో కూడా ఎంతో కసరత్తులు చేస్తోంది. తెలుగు అమ్మాయి అయినప్పటికీ, తన అందంతోనూ, టాలెంట్ తోనూ ఆమె తమిళం సహా ఇతర భాషల్లో కూడా అవకాశాలు అందుకుంటోంది. వెబ్ సిరీస్ లలో నటిస్తూ కొత్త అవెన్యూస్ ను అన్వేషిస్తోంది. అయితే మంచి కాంటెంట్ ఉన్న క్యారెక్టర్ దొరికితే గ్లామరస్ పాత్రలు చేయడానికి ఇబ్బంది లేదని అమ్మడు గతంలోనే క్లారిటీ ఇచ్చింది. ఇక ఇప్పుడు ఫొటోలతో స్టన్ అయ్యేలా దర్శనమిచ్చింది. ఈషా ఆమధ్య "దయా" అనే వెబ్ సిరీస్ లో డీ గ్లామర్ లుక్ లో కనిపించి ప్రశంసలు అందుకుంది. అందులో నిండు గర్భిణిగా నటించి, తన నటనలో ఉన్న వైవిధ్యాన్ని మరోసారి నిరూపించుకుంది. ఇక ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఈషా రెగ్యులర్ గా ఫోటోలను షేర్ చేస్తూ, అభిమానులను మరింత దగ్గరగా చేసుకుంటుంది. ఈ సారి న్యూ లుక్ లో ఆమె సింప్లిసిటీతో పాటు, ఫిట్‌నెస్ పై ఉన్న ప్రేమను కూడా మరోసారి నిరూపించింది.



# నవ సారధులతో అన్ స్టాపబుల్ 4 స్టార్ట్..?

ఐతే అన్ స్టాపబుల్ సీజన్ 4 లో ఈసారి సంథింగ్ స్పెషల్ గా ఉండేలా ప్లాన్ చేస్తున్నారని టాక్. నందమూరి బాలకృష్ణ హోస్ట్ గా చేస్తున్న అన్ స్టాపబుల్ షో ఎంత పెద్ద సక్సెస్ అయ్యిందో తెలిసిందే. 3 సక్సెస్ ఫుల్ సీజన్ లు పూర్తి చేసుకున్న అన్ స్టాపబుల్ షో ఇప్పుడు నాలుగో సీజన్ కు రెడీ అవుతుంది. దీనికి సంబందించిన అనౌన్స్ మెంట్ కూడా ఈమధ్యనే వచ్చింది. ఐతే అన్ స్టాపబుల్ సీజన్ 4 లో ఈసారి సంథింగ్ స్పెషల్ గా ఉండేలా ప్లాన్ చేస్తున్నారని టాక్. ఈసారి షోలో చిరంజీవి, వెంకటేష్, నాగార్జునలను కూడా గెస్ట్ లుగా తీసుకొస్తారని తెలుస్తుంది. ఇదే కాకుండా ఏపీ నూతన ప్రభుత్వ రధ సారధులు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను కూడా అన్ స్టాపబుల్ సీజన్ 4 కి తీసుకొచ్చే ప్లానింగ్ లో ఉన్నారట. తెలుస్తున్న సమాచారం ప్రకారం అన్ స్టాపబుల్ సీజన్ 4 తొలి ఎపిసోడ్ ఇదే అవుతుందని అంటున్నారు. ఐతే అంతకుముందు సీజన్ 3 లో చంద్రబాబు, లోకేష్ గెస్ట్ లుగా వచ్చారు. పవన్ కళ్యాణ్ కూడా అతిథిగా వచ్చి అలరించాడు. కానీ ఇప్పుడు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ఒకేసారి రాబోతున్నారట. కచ్చితంగా ఈ సీజన్ కి ఈ ఎపిసోడ్ అదిరిపోయే స్టార్టింగ్ అని చెప్పొచ్చు. ఏపీ రాజకీయాలు, సినిమాలు ఇలా అన్ని విషయాల గురించి బాలకృష్ణ స్పెషల్ చిట్ చాట్ క్రేజీగా మారబోతుంది. బాలయ్య అన్ స్టాపబుల్ షో చేసినప్పటి నుంచి ఆయన గురించి అందరికీ తెలిసింది. బాలయ్యలోని వేరే యాంగిల్ ని ఈ షో ప్రేక్షకులకు తెలిసేలా చేసింది. ఇక బాలకృష్ణ సినిమాల విషయానికి వస్తే కె ఎస్ బాబీ డైరెక్షన్ లో %చీదీఖ% 109 సెట్స్ మీద ఉంది. సితార బ్యానర్ నిర్మిస్తున్న ఈ సినిమాను సంక్రాంతి బరిలో దించుతున్నారు. ఇదే కాకుండా ఈమధ్యనే అఖండ 2 సినిమా పూజా కార్యక్రమాలు నిర్వహించారు బాలకృష్ణ. బోయపాటి శ్రీను డైరెక్షన్ లో తెరకెక్కుతున్న అఖండ 2 సినిమా పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో ప్రగ్యా జైశ్వాల్ హీరోయిన్ గా నటిస్తుంది. థమన్ మ్యూజిక్ అందిస్తున్న అఖండ 2 సినిమాను 14 రీల్స్ బ్యానర్ లో రామ్ ఆచంట, గోపీ ఆచంట నిర్మిస్తున్నారు.







# వావ్.. మహేష్ ఫ్యాన్‌మేడ్ పోస్టర్ అదుర్స్!

ఇందులో మహేష్ లుక్ ఇలా ఉండాలంటూ లెక్కలేనన్ని పోస్టర్లు డిజైన్ చేశారు. లేటెస్టుగా ఓ ఫ్యాన్ మేడ్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి కాంబినేషన్ లో ఓ భారీ ప్రాజెక్ట్ రూపొందనున్న విషయం తెలిసిందే. '%ూావీదీ% 29'గా పిలవబడుతున్న ఈ సినిమాకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రం కోసం అభిమానులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. మూవీ జోనర్ ఏంటనేది తెలియగానే, ఇందులో మహేష్ లుక్ ఇలా ఉండాలంటూ లెక్కలేనన్ని పోస్టర్లు డిజైన్ చేశారు. లేటెస్టుగా ఓ ఫ్యాన్ మేడ్ సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. మహేష్ బాబుతో గ్లోబ్ ట్రాటింగ్ యాక్షన్ మూవీ చేయబోతున్నానని రాజమౌళి ఇప్పటికే ప్రకటించారు. ఆఫ్రికన్ ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఓ అడ్వెంచర్ స్టోరీ రాస్తున్నట్లుగా రచయిత విజయేంద్ర ప్రసాద్ చాలా రోజులుగా చెబుతూ వస్తున్నారు. ఇండియానా జోన్స్ తరహాలో ఉంటుందని హింట్ కూడా ఇచ్చారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మహేశ్ బాబు అభిమానులు ఓ స్పెషల్ పోస్టర్ ను డిజైన్ చేశారు. ఆట మొదలైంది.. వేట కొనసాగుతుంది అంటూ దీన్ని సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇది నెట్టింట వైరల్ గా మారింది. ఇందులో మహేష్ బాబు గుర్రం మీద కూర్చొని, ప్రపంచాన్ని చుట్టడానికి బయలుదేరిన సాహస యాత్రికుడిగా కనిపిస్తున్నారు. గుబురు గడ్డం, లాంగ్ హెయిర్, నెత్తిన క్యాప్, వెనక బ్యాగ్ తగిలించుకుని స్టైలిష్ గా ఉన్నాడు. ఏఐతో డిజైన్ చేసిన ఈ పోస్టర్ విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇది ఫ్యాన్ మేడ్ పోస్టర్ లా లేదని, అఫీషియల్ ఫస్ట్ లుక్ మాదిరిగా ఉందంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సినిమాలో దాదాపు మహేష్ ఇదే లుక్ లో కనిపించే అవకాశం ఉందని అభిప్రాయ పడుతున్నారు. రాజమౌళి సినిమా కోసం మహేష్ బాబు సరికొత్తగా మేకోవర్ అవుతున్నారనే సంగతి తెలిసిందే. తన కెరీర్ లోనే మునుపెన్నడూ చూడని బెస్ట్ లుక్ లో కనిపించబోతున్నారు. ఇప్పటికే ఆఫ్ లైన్ లుక్స్ కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఏ పిక్ బయటకి వచ్చినా క్షణాల్లో వైరల్ చేసేస్తున్నారు. ఇప్పుడు తాజాగా ఫ్యాన్ మేడ్ పోస్టర్ ను కూడా సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్స్ లో వైరల్ చేస్తున్నారు. హాలీవుడ్ బాక్సాఫీస్ షేక్ అవ్వడం గ్యారంటీ అని పోస్టులు పెడుతున్నారు. %ూావీదీ% 29 సినిమా షూటింగ్ 2025 జనవరిలో ప్రారంభం అవుతుందని ఇటీవలే విజయేంద్ర ప్రసాద్ తెలిపారు. సాధారణంగా తనకు ఒక కథ రాయడానికి రెండు మూడు వారాలు పడితే, మహేష్ బాబు కోసం స్టోరీ రాయడానికి రెండేళ్లు పట్టిందని చెప్పారు. అయితే ఈ కథను రెండు భాగాలుగా తెరకెక్కిస్తారనే ఓ రూమర్ కూడా వినిపిస్తోంది. హాలీవుడ్ స్థాయిలో రూపొందనున్న ఈ సినిమాలో పలువురు ఇంటర్నేషనల్ స్టార్స్ కూడా భాగం కానున్నారు. దుర్గా ఆర్ట్స్ బ్యానర్ లో భారీ బడ్జెట్ తో కెఎల్ నారాయణ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. దీనికి 'గరుడ' అనే టైటిల్ ప్రచారంలో ఉంది. త్వరలోనే దీనిపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.




Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559